ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 25-06- 2026 సంపుటి: 17, సంచిక: 82, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## రైతుబంధు లేదు..

# రాహుల్ బంధే!

ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం అభివృద్ధి శూన్యం

వ్యవసాయ శాఖ మంత్రి కాదు.. మట్టి దోపిడీ మంత్రి

రెవెన్యూ మంత్రి సంపద అమాంతం ఎలా పెరిగింది?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ఖమ్మం జూన్ 24 (ప్రజాకలం) :

రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసిన కాంగ్రె స్ పార్టీని కాటికి పంపించాలని, దానికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎ స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో బూతులు, ఎగవేతలు, కూల్చివేతలే తప్ప ఏమీ జరగలేదన్నారు. ఆ పార్టీ మాటలు వింటే గోస తప్పదన్నారు. రైతుబంధు లేదని, రాహుల్ బంధే నడుస్తోం దని ఆరోపించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ నలుమూలల ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ దుర్మార్గ పాలన పోవాలి.. కేసీఆర్ పాలన రావాలి అని ప్రజలు కోరు తున్నారని చెప్పారు. కాంగ్రె స్ మాయమాటలు విని మోసపోతే గోస తప్పదని ఆనాడే కేసీఆర్ చెప్పారని, ఇప్పుడు అదే జరుగుతుందన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## నీటివాటా పూర్తి వినియోగానికి

# బహుముఖ వ్యూహం

**తక్షణ, దీర్ఘకాలిక పరిష్కారాలను అన్వేషించాలి - కర్ణాటక, ఏపీ, కేంద్రంతో చర్చలకు ఏర్పాట్లు చేయండి**

**డ్రెడ్జింగ్, కాలువ హెడ్ అభివృద్ధితో సహా అన్ని ప్రత్యామ్నాయాలపై సమగ్ర ప్రణాళిక ఇవ్వాలి**

**ఆర్డీఎస్ పరిస్థితి, తుంగభద్ర బోర్డు కార్యకలాపాలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు**

హైదరాబాద్, జూన్ 24 (ప్రజాకలం) :

రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) కింద తెలంగాణకు కేటాయించిన నీటి వాటాను పూర్తిస్థాయిలో విని యోగించుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నా రు. తక్షణ, దీర్ఘకాలిక పరిష్కారాలను అన్వేషించాలని, కనీసం వచ్చే 15 నుంచి 20 సంవత్సరాల అవసరాలను తీర్చగల శాశ్వ త పరిష్కారాలపై దృష్టిసారించాలని అధికారులను ఆదేశిం చారు. తుంగభద్ర పరీ వాహక ప్రాంతంలో తెలంగాణ నీటి నిర్వహణను మెరుగుపరిచే దిశగా కర్ణాటక, ఏపీ, కేంద్రంతో చర్చలకు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. డ్రెడ్జింగ్, కాలు వ హెడ్ అభివృద్ధితో సహా అన్ని ప్రత్యామ్నాయాలపై సమగ్ర ప్రణాళిక అందజే యాలని ఆదేశించారు. అలాగే తుమ్మిళ్ల పురోగతిపైనా సీఎం సమీక్షించారు. మల్లమ్మకుంట నిల్వ సామర్థ్యాన్ని 5 నుంచి 6 టీఎంసీలకు పెంచాలని, అదనపు భూసేకర ణనూ పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఆర్డీఎస్ పరిస్థితి, తుంగభద్ర బోర్డు కార్యకలాపాలపై బుధవారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థా యి సమీక్షలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావుతో



కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఆర్డీఎస్ కింద రాష్ట్రానికి సంవత్సరానికి దాదా పు 16 టీఎంసీల నీటి హక్కు ఉన్నప్పటికీ, ప్రస్తు తం కేవలం 5 నుంచి 6 టీఎంసీల నీటిని మాత్రమే వినియోగించుకో గలుగుతున్న ట్లు ఇంజనీర్లు వివరించారు. సిల్ట్ పేరుకుపో వడం, నిర్మాణ పరమైన అవరోధాలు, కాలువలో నీటి ప్రవాహానికి ఆటం కాలు ప్రధాన సమస్యలుగా మారాయని తెలిపారు. దశాబ్దాల నాటి ఆర్డీఎస్ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల ను సమగ్రంగా సీఎం సమీక్షించారు. తెలంగాణకు కేటా యించిన నీటిని సమర్థవంతంగా విని యోగించుకునేం దుకు అవసరమైన ఇంజినీరింగ్, పరిపాలన, అంతర్రాష్ట్ర సమన్వయ చర్యలపై చర్చించారు. తెలంగాణ ప్ర యోజనా లను కాపాడుతూ, తుంగభద్ర పరీవాహక ప్రాంతంలో నీటి నిర్వహణను మెరుగుపరిచే దిశగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వంతో చర్చల కు అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




# మోదీ నాయకత్వంలో జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా

**ఓబీసీలకు కాంగ్రెస్ అవమానం - దశాబ్దాలుగా నిర్లక్ష్యం చేసింది - బీసీ సీఎంలను ఇచ్చిన బీజేపీ - బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు**

**మోదీ 12 సంవత్సరాల పాలనపై శేరిలింగంపల్లిలో బీజేపీ ఓబీసీ మోర్చా వేడుకలు**

హైదరాబాద్, జూన్ 24 (ప్రజాకలం) :

దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఓబీసీలకు అవమానాలే ఎదురయ్యాయని, వారి సంక్షేమాన్ని కాంగ్రెస్ నిర్ల క్ష్యం చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. బీజేపీతోనే బీసీలకు న్యాయం జరిగిందని, మోదీ నాయకత్వంలో జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా దక్కిందని చెప్పారు. ప్రధానిగా మోదీ 12 సం వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం శేరిలింగంపల్లిలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో పాల్గొని ప్రసంగించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సమాజాన్ని అవమానించి, నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓబీసీల గౌరవం, ప్రాతినిధ్యం ఇంకా సంక్షేమం కోసం నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నారని వివరించారు. మోదీ నాయకత్వంలో జాతీయ బీసీ కమిషన్‌ఖు రాజ్యాంగ హోదా కల్పించబడిందని, తొలిసారిగా కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన 27 మందికి మంత్రులయ్యే అవకాశం లభించిందని చెప్పారు. బీజేపీ దేశానికి అనేక మంది ఓబీసీ ముఖ్యమంత్రులను అందించడం ద్వారా సామాజిక న్యాయాన్ని కార్యరూపంలో



చూపించిందని పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాల్లో ఓబీసీ రిజర్వేషన్‌ను అమలు చేయడం నుంచి, ఓబీసీ యువ పారిశ్రామికవేత్తల కోసం వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటు చేయడం వరకు మోదీ ఓబీసీ సమాజ సాధికారతకు, స్వావలంబన కోసం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు. గత 12 సంవత్సరాలలో ప్రధాని మోదీ తీసుకున్న అనేక చర్యల ద్వారా ఓబీసీ సమాజం అభివృద్ధి చెందుతూ, దేశ అభివృద్ధి ప్రయాణంలో తనకు దక్కాల్సిన సముచిత స్థానాన్ని పొందుతోందని వివరించారు.



## జల హక్కుల కోసం బీఆర్ఎస్

# నిర్విరామ పోరాటం

**సీఎం రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు లేఖ**

హైదరాబాద్, జూన్ 24 (ప్రజాకలం) :

తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని, ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలన్నారు. ఎన్‌వోసీ సాకుతో రాష్ట్ర హక్కులపైనే బేరసారాలా? ఎగువన ప్రాజెక్టులతో ఆర్డీఎస్ నిర్వీర్యం అవుతుందని తెలియదా? అడ్డుకోకపోవడంలో మీ లోపాయికారి ఒప్పందాలేమిటి? ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర.. ద్రోహం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ జల హక్కులు, రైతాంగ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ నిర్విరామ పోరాటం చేస్తోందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు బుధవారం లేఖ రాశారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటి అని, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో

తరువాయి 2వ పేజీలో...

# ఫీజు బకాయిల్ని ఎప్పటిలోగా చెల్లిస్తారు?

**నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమచేయడంపై స్పష్టత ఇవ్వండి**

**ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం - విచారణ నేటికి వాయిదా**



హైదరాబాద్, జూన్ 24 (ప్రజాకలం) :

'కాలేజీ యాజమాన్యాలకు విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ ఫీజు బకాయిలు ఇవ్వరు. విద్యార్థుల నుంచి వసూలు చేసుకోనివ్వరు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు కాలేజీలు ఎలా మనుగడ సాగిస్తాయి? కొత్త విద్యాసంవత్సరంలో విద్యార్థులకు అడ్మిషన్లు ఎలా ఇస్తాయి?' అని హైకోర్టు ప్రభుత్వాన్ని నిలదీసింది. ఈ అంశంపై స్పష్టత ఇచ్చేందుకు ప్రభుత్వం రెండు వారాల గడువు కోరగా అందుకు హైకోర్టు నిరాకరించింది. మే 4వ తేదీన తాము ఆదేశాలు జారీ చేస్తే ఇప్పటి వరకు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించింది. పాత బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారన్న దాంతోపాటు, కొత్తగా ప్రభుత్వం అమలు చేయతలపెట్టిన 'నేరుగా విద్యార్థి ఖాతాలో ఫీజు జమ చేసే విధానం'పై కూడా గురువారం స్పష్టత ఇవ్వాలని పేర్కొంది.

**కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని, విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయరాదని పేర్కొంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 7పై స్టే విధించాలని కోరుతూ 89 ప్రైవేటు ఇంజినీరింగ్ తదితర కాలేజీలు హైకోర్టులో గతంలో పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై విచారణ చేపట్టిన హైకోర్టు ప్రైవేటు కాలేజీలు నేరుగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవచ్చంటూ ఇప్పటికే మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.

తరువాయి 2వ పేజీలో...

## 'సర్' ప్రయత్నాన్ని

# అడ్డుకుందాం

బీహార్, బెంగాల్ తరహాలో ఇక్కడా ప్రమాదం

ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం జూన్ 24 (ప్రజాకలం) :

సర్ పేరుతో ఓట్లను కొల్లగొట్టే ప్రయ త్నం జరుగుతోందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డు కోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పాలనంటే నలుగురి కోసం చేసేది కాదని నాలుగు కోట్ల మంది ప్రజల కోసం చేసేది పరిపా లన అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా వైరాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...

## నీటివాటా పూర్తి వినియోగానికి
# బహుముఖ వ్యూహం

మొదటి పేజీ తరువాయి...

ఆర్డీఎస్ కాలువకు తగినంత నీరు చేరకపోవడానికి గల ప్రధాన కారణాలపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద భారీగా సిల్ట్ పేరుకుపోవడం, నది ప్రవాహ మార్గంలో వచ్చిన మార్పులు, నిర్మాణాత్మక అవరోధాలు కాలువలోకి నీటి ప్రవాహాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని అధికారులు వివరించారు. ఆర్డీఎస్ వ్యవస్థకు కనీసం వచ్చే 15 నుంచి 20 సంవత్సరాల అవసరాలను తీర్చగల శాశ్వత పరిష్కారాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. 2004లో నిపుణుల కమిటీ చేసిన పలు సిఫార్సులను కూడా పునఃసమీక్షించారు. కాలువ ప్రవేశద్వారం వద్ద పేరుకుపోయిన సిల్ట్ మట్టిని తొలగించడం, సరైన గ్రేడియెంట్లను పునరుద్ధరించడం, నీటి ప్రవాహాన్ని సజావుగా జరిగేలా చర్యలు చేపట్టడం, నది ప్రవాహాన్ని స్థిరీకరించేందుకు రివెట్మెంట్ పనులు చేపట్టడం వంటి అంశాలను కీలక సిఫార్సులుగా చర్చించారు. ఆర్డీఎస్ నీటి వనరుల్లో మళ్లీ సిల్టింగ్ జరగకుండా నివారించేందుకు నిపుణుల కమిటీ సూచించిన విధంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం అవసరమని కూడా నిపుణులు అభిప్రాయపడ్డారు. సాంకేతిక అంచనాల ప్రకారం.. కొన్ని పరిస్థితుల్లో నది ప్రవాహంలో గణనీయమైన భాగం ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లిపోవడం వల్ల తెలంగాణ కాలువ హెడ్ వద్ద నీటి లభ్యత తగ్గుతోందని అధికారులు వివరించారు. తక్షణ చర్యగా డ్రెడ్జింగ్ (పూడిక తొలగింపు) చేపట్టడం అత్యంత ఆచరణ సాధ్యమైన పరిష్కారాలలో ఒకటిగా సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. కాలువ హెడ్ వద్ద పేరుకుపోయిన సిల్ట్‌ను శాస్త్రీయంగా తొలగించడం ద్వారా కీలక సాగు కాలాల్లో నీటి ప్రవాహాన్ని మెరుగుపరచవచ్చని ఇంజినీర్లు వివరించారు. డ్రెడ్జింగ్, కాలువ హెడ్ అభివృద్ధి పనులు, ఆధునీకరణ చర్యలు, ప్రత్యామ్నాయ ఎత్తిపోతల పథకాలు, అంతర్రాష్ట్ర సమన్వయ వ్యవస్థలు సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్డీఎస్ ఆయకట్టుపై ఆధారపడిన రైతుల ప్రయోజనాల పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. కేవలం కాగితాలపై నీటి కేటాయింపులు ఉండటం సరిపోదని, కేటాయించిన నీరు రైతుల పొలాలకు చేరేలా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు, ఎపీ మల్లు రవి, ఏపీ ఎంపీ జితేందర్‌రెడ్డి, సీనియర్ ఇంజినీర్లు, జలవనరుల నిపుణులు, అధికారులు పాల్గొన్నారు.

**రెండు దశల్లో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం**

ఆర్డీఎస్ ఆయకట్టుకు సాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యామ్నాయ వనరుగా చేపట్టిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం పురోగతిని కూడా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ నిల్వ సామర్థ్యాన్ని 5 నుంచి 6 టీఎంసీలకు పెంచే అవకాశాలను, అవసరమైతే అదనపు భూసేకరణ చేపట్టే అంశాన్ని పరిశీలించాలని రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని రెండు దశల్లో అమలు చేయాలని ప్రణాళిక రూపొందించామన్నారు. మొదటి దశలో మూడు పంప్ హౌస్‌ల నిర్మాణం, రెండో దశలో మల్లమ్మకుంటతో సహా మూడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణం ద్వారా నీటి లభ్యతను పెంచి సాగునీటి స్థిరత్వాన్ని మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

# రైతుబంధు లేదు..రాహుల్ బంధే!

మొదటి పేజీ తరువాయి...

రెండున్నరేళ్ల అసమర్థ కాంగ్రెస్ పాలనలో ఎవరికి నష్టం జరిగిందో ఆలోచించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 72 సార్లు ఢిల్లీకి పోయి పైసా తెచ్చింది లేదని విమర్శించారు. గతంలో ఖమ్మం జిల్లాలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ పేరిట కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని ఆరోపించారు. గోదావరిలోని ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి ఖమ్మం జిల్లా రూపురేఖలు మార్చాలని ఆనాడు కేసీఆర్ సంకల్పించారని గుర్తు చేశారు. పదివేల కోట్ల తో సీతారామ ప్రాజెక్టు చేపట్టి 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టుతో మొట్టమొదటి ఫలితం అందుకునే నియోజకవర్గం సత్తుపల్లి అని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 8వేల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ ప్రభుత్వమే ఖర్చుచేసిందని, కాంగ్రెస్ చేసింది బోడిసున్నా అని ఆరోపించారు. జిల్లాలో కాంగ్రెస్‌ను గెలిపించినా రెండున్నరేళ్లలో ఏం పట్టించుకోలేదని, మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రాగానే సీతారామ ప్రాజెక్టును పూర్తిచేసి రైతులకు నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీఇచ్చారు.

**ఖమ్మంలో ముగ్గురు మంత్రులున్నా ఫలితం శూన్యం**

ముఖ్య శాఖలన్నీ ఖమ్మంలోని ముగ్గురు మంత్రుల చేతిలోనే ఉన్నా జిల్లాకు ఒరిగింది శూన్యమని కేటీఆర్ విమ్మర్శించారు. రూ.50 వేల కోట్ల రుణమాఫీని చివరికి 20 వేల కోట్లకు తెచ్చారని ఆరోపించారు. గత రెండున్నరేళ్లలో మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని పేర్కొన్నారు. అన్నిరకాల వడ్లకు బోనస్ అని ఎన్నికల్లో మాటిచ్చి చివరికి ఏడు రకాలకు కుదించి దగాచేశారని విమ్మర్శలు చేశారు. సంచులన్నీ ఢిల్లీకి పోతున్నై కాబట్టే కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీబ్యాగులు దొరకని దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో రైతుబంధు పడటం లేదుకానీ.. ఢిల్లీలో ఠంచన్ గా రాహుల్ బంధు మాత్రం పడుతోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ రాక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారని దుయ్యబట్టారు. పదివేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల తల్లిదండ్రులపై భారం మోపుతున్నారని చెప్పారు. బూతులు, ఎగవేతలు, కూల్చివేతలు తప్ప ఈ రెండున్నరేళ్లలో చేసిందేమిటో ప్రజలు గుర్తించాలని అన్నారు. గ్యారెంటీ కార్డును భద్రంగా పెట్టుకోమని చెప్పిన డిప్యూటీ సీఎం భట్టి ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. షాపుల్లో లేని యూరియా.. యాప్ లో ఎక్కడ ఉంటదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మెజారిటీ స్థానాలు కట్టబెడితే.. యూరియా యాప్‌ను బంగాళాఖాతంలో పడేస్తామని హామి ఇచ్చారు. మళ్లీ ఆటో అన్నకు ఫోన్ చేస్తే, పొలంకాడికి యూరియా ఇచ్చి పోయే రోజులు తెస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. కోటి మందిని కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి కనీసం మహిళలను లక్షాధికారులను చేయలేదని విమర్శించారు. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరి ఖాతాలో లక్షా 50 వేలు వేస్తే, శాశ్వతంగా రాజకీయాలు వదిలేస్తానని సవాల్ విసిరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామనాసిరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మాధవ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, మచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**కాంట్రాక్టుల రూపంలో పొంగులేటి దోపిడీ**

రెవెన్యూశాఖ మంత్రి సంపద అమాంతం గా పెరుగుతోందని, బుగ్గపాడు ఫుడ్ పార్కు లో ఏం జరుగుతోందో ప్రజలు గమనించాలన్నారు. ఎకరానికి 60 లక్షల మార్కెట్ విలువ ఉన్న భూములను 21 లక్షలకే ఎందుకు రాసిచ్చారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నుంచి వంద కోట్ల మట్టి దోపిడీ చేస్తున్నది గౌరవ వ్యవసాయ మంత్రి కాదా? అని ప్రశ్నించారు. కాంట్రాక్టుల రూపంలో పొంగులేటి వేల కోట్ల దోపిడీ చేస్తున్నారని, పొంగులేటికి తప్ప ఎవరికైన కాంట్రాక్టులు వస్తున్నాయా అని ప్రశ్నించారు. ఎస్ఐఆర్‌తో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# జల హక్కుల కోసం బీఆర్ఎస్ నిర్విరామ పోరాటం

మొదటి పేజీ తరువాయి...

లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయన్నారు. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారదోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే పాలమూరు రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసం? అని ప్రశ్నించారు. 'కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు కర్ణాటక నుంచి ఎన్‌వోసీ తెస్తున్నామనే సాకు చెప్పి, తెలంగాణ జల హక్కులను బేరసారాల అంశంగా మార్చారా?, తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి (2 టీఎంసీ), చిక్కాలపర్వి(2.5 టీఎంసీ), చిక్కాలమంచి (5 టీఎంసీ) బ్రిడ్జ్-కమ్-బరాజ్లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా?, 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా?, తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు?' అని నిలదీశారు.

**రాష్ట్రానికి ద్రోహం చేయడం కాదా?**

రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం మీకు తెలియదా?, లేక తెలిసే ఇదంతా చేస్తున్నారా? అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నంటే ఎందుకు అడ్డుకోవడం లేదు?, ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఇన్‌టేక్ నిర్మాణాలు 60 శాతం వరకు పూర్తి అయితే మీరు, మీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదా?, ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదు? అని మండిపడ్డారు.

సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీరు, మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదు? దీని వెనుక ఉన్న లోపాయికార ఒప్పందాలు ఏమిటి? అని ప్రశ్నించారు. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా 1.2 టీఎంసీ మాత్రమే.. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయని తెలిపారు.

ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుందని, ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం, వాటిని దెబ్బతీసే కర్ణాటక అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా సహకరించడం రాష్ట్రానికి ద్రోహం చేయడం కాదా? అని నిలదీశారు.

**మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి**

ఉమ్మడి పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఆర్డీఎస్‌కు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేసీఆర్ ప్రభుత్వం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించిందని, చివరి ఆయకట్టులోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రారంభించిన ఆర్డీఎస్ ఫేజ్-2ను పడావు పెట్టిన మీరు, ఇప్పుడు కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే ఆర్డీఎస్‌తో పాటు తుమ్మిళ్ల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. చివరి దశలో ఉన్న పాలమూరు ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారని విమర్శించారు.

కమీషన్ల కొడంగల్ లిఫ్ట్ పేరిట భీమా ప్రాజెక్టు ఆయకట్టు రైతుల శాశ్వత ప్రయోజనాలనూ దెబ్బతీశారని ఆరోపించారు. ఇప్పుడు ఆర్డీఎస్ విషయంలో పాలమూరు రైతాంగానికి మరోసారి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదని, తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే... ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయని స్పష్టం చేశారు. ఇది తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అంశమన్నారు.

# ఫీజు బకాయిల్ని ఎప్పటిలోగా చెల్లిస్తారు?

మొదటి పేజీ తరువాయి...

జీవో 7పై స్టే కూడా విధించింది. కాగా బుధవారం ఈ పిటిషన్లు మరోసారి జస్టిస్ శ్రీదేవి ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. ప్రైవేటు కాలేజీల తరఫున న్యాయవాదులు ఎల్ రవిచందర్, సుబ్రమణ్యం శ్రీరాం, తరుణ్ జీ రెడ్డి, సాహిల్‌రెడ్డి వాదనలు వినిపించారు. విద్యార్థుల నుంచి నేరుగా ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఆదేశాలు ఇచ్చిన తర్వాత కూడా, ఫీజులు వసూలు చేయవద్దంటూ ప్రభుత్వం కొత్తగా జీవో నెంబర్ 9ని జారీ చేసిందని తెలిపారు. ఇది కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమేనన్నారు. కొత్తగా అడ్మిషన్లు పొందుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అలాట్‌మెంట్ లెటర్స్ జారీ చేస్తోందని.. అందులో విద్యార్థులు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంటోందని గుర్తు చేశారు. ప్రభుత్వ న్యాయవాది.. కౌంటర్ దాఖలుకు ప్రభుత్వానికి రెండువారాల గడువు ఇవ్వాలని కోరారు. దీనికి నిరాకరించిన ధర్మాసనం.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినా ప్రభుత్వం మళ్లీ కొత్త జీవోలు ఎలా ఇస్తుందని ప్రశ్నించింది. విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# 'సర్' ప్రయత్నాన్ని అడ్డుకుందాం

మొదటి పేజీ తరువాయి...

కేంద్రంలోని బీజే పీ ప్రభుత్వ నేతృత్వంలో ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు, బీఎల్ఏలు, ప్రజ లు అప్రమత్తతతో వ్యవహరించాలని చెప్పా రు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా నమోదు, సవరణలు, మ్యా పింగ్ ప్రక్రియపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నాయకుల అభిమానులు కార్యకర్తల వివరాలను సేకరించి ప్రతి ఒక్క ఓటును సరిచూసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ (సాఫ్ట్వేర్/ డేటా మేనేజ్మెంట్) పని చేస్తోందని తెలిపా రు. ఈ ప్రక్రియ ద్వారా గ్రామాలు, వార్డుల వారీగా ఉన్న ఓటర్ల పూర్తి వివరాలను సేకరించి, వారి ఓట్లు తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని ఆరోపించారు. బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఇలాంటి వ్యవస్థల ద్వారా ఓటర్ల వివరాలను పక్కాగా క్రోడీకరించడం జరిగిందన్నారు. ఒక్కో నియోజకవర్గంలో 30 నుంచి 40 వేల ఓట్ల ను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా తొలగించడంతో అభ్యర్థుల గెలుపోటములు తారుమారాయని చెప్పారు. రాష్ట్రంలో ఆ పరిస్థితి రాకుండా కాంగ్రెస్ అభ్యర్థులు, స్థాని క నాయకులు చూడాలని సూచించారు. ముఖ్యంగా అన్‌మ్యాపింగ్ జాబితా ఓటర్ల వివరాలను సేకరించి, వారికి ఓటు హక్కు కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడటమే మన లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే బీఎల్ఓలు ఏమాత్రం గందరగోళానికి గురికాకుండా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కూర్చుని చర్చించాలన్నారు. ప్రతి ఒక్క ఓటరు డేటాను సేకరించి, అన్ని సర్టిఫికేట్లను సరిచూసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యం వహించ కూడదన్నారు

**సంక్షేమ రాజ్యమే ప్రభుత్వ లక్ష్యం**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి న తర్వాత ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను అప్పు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రజలకు, రైతులకు ఆశించిన స్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను, అప్పులను అధిగమిస్తూ రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అయన స్పష్టంగా ప్రకటించారు. గత కేసీఆర్ ప్రభు త్వం చేసిన అడ్డగోలు అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో చేసిన అప్పులకు నేడు ప్రజా ప్రభుత్వం అసలు వడ్డీతో కలిపి ఏడాదికి రూ.76 వేల కోట్లను కడుతోందని ఆయన తెలిపారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం రెండేళ్లలోనే కూలిపోయిందని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడంతోనే అవినీతి ఎంత మేర జరిగిందో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన మరొక్కసారి చెప్పారు. గాలి వార్తలతో అబద్ధాలను పోగేసి రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టాలని రాష్ట్రం మీద పడి నలుగురు తిరుగుతున్నారని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి విమర్శించారు. వారికి ప్రజలు గతంలోనే గుణపాఠం చెప్పారని భట్టి అన్నారు.

# హిట్లర్ మార్గంలో రేవంత్ మౌనంగా శ్రీధర్ బాబు

- ఉమ్మడి జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జి తాటిపర్తి జీవన్ రెడ్డి
- కాంగ్రెస్‌ది ప్రజావంచన పాలన.. కుట్రలను తిప్పికొడదాం
- సభ్యత్వ నమోదుతో మంథనిలో బీఆర్ఎస్ బలోపేతం - కార్యకర్తలకు నేతల దిశానిర్దేశం



మంథని,జూన్ 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, ప్రజావంచన పాలన సాగిస్తోందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంథనిలోని ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు మరియు బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్,తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసే ప్రతి కుట్రలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు భాగస్వామి అని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలను మోసం చేయడంలో వీరిద్దరి పాత్ర సమానమని, హిట్లర్ మార్గంలో నడుస్తున్న రేవంత్ రెడ్డిని శ్రీధర్ బాబు సమర్థించడం వారి వికృత చేష్టలకు నిదర్శనమని విమర్శించారు. రైతుల శ్రమదోపిడీ,ఇసుక మాఫియా,యూరియా యాప్ పేరుతో జరుగుతున్న ఇబ్బందులపై శ్రీధర్ బాబు ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మంథనిలో గత రెండున్నర ఏళ్లుగా అభివృద్ధి శూన్యమని, కొత్త పనులు జరగకపోగా,తాము చేపట్టిన పనులు కూడా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన గురుకుల పాఠశాలలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని,ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో నిధుల దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు.పుట్ట మధుపై 900 కోట్ల ఆస్తులు ఉన్నాయని ఆరోపిస్తున్న ప్రభుత్వం,ధైర్యం ఉంటే విచారణ జరిపించాలని సవాల్ విసిరారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ దుద్దిళ్ల కుటుంబం అధికారంలోకి వస్తే అరాచకాలు తప్ప అభివృద్ధి ఉండదని విమర్శించారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మడం లేదని, 35 ఏళ్ల రాజకీయ జీవితంలో తాను ఏనాడు అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. తుది శ్వాస వరకు ప్రజల పక్షాన పోరాడుతానని, కార్యకర్తలు ధైర్యంగా ఉండి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జీ వీర్ల వెంకటేశ్వర్‌రావు కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ,గతంలో పార్టీపై జరిగిన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంలో విఫలం కావడం వల్లే ప్రస్తుత పరిస్థితులు తలెత్తాయని, ఇకపై కార్యకర్తలు సోషల్ మీడియాలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. త్వరలోనే అత్యాధునిక యాప్ ద్వారా డిజిటల్ పద్ధతిలో సభ్యత్వ నమోదును ప్రారంభించనున్నట్లు,సందేహాల నివృత్తికి ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో 50వేల సభ్యత్వాలకు గాను 72వేల ఓట్లు రావడం పార్టీపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని, అప్పట్లో పార్టీ భీమా సౌకర్యం ద్వారా 75 కుటుంబాలను ఆదుకున్నామని గుర్తుచేశారు. ఎన్నికలకు ఏడాది సమయం మాత్రమే ఉన్నందున,ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదుపై దృష్టి సారిస్తూ బూత్ స్థాయి నుండి బలమైన కేడర్‌ను నిర్మించాలని,ఈ ప్రక్రియలో యువత భాగస్వామ్యం పెరగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జక్కు శ్రీహర్షిణి, రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# విలీనం ముద్దు... ఎన్నికలు వద్దు: జక్కుల మల్లేశం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 24 (ప్రజా కలం) కోరుట్ల ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియను వేగవంతం చేసి, అపాయింటెమెంట్ తేదీని వెంటనే ప్రకటించాలని ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం కోరుట్ల డిపోను సందర్శించిన ఆయన, ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ నూతన కమిటీని ప్రకటించారు. అనంతరం డిప్యూటీ ఆర్ఎం, డీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కమిటీలో డిపో కార్యదర్శిగా సజ్జ, డిపో అధ్యక్షుడిగా జి.ఎల్. మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టి. నర్సయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా అబ్దుల్ వజ్జ, జాయింట్ సెక్రటరీగా ఆర్. గంగాధర్, కన్వీనర్‌గా ఎం. రమేశ్‌లను నియమించినట్లు తెలిపారు. మిగిలిన కమిటీ సభ్యుల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని జక్కుల మల్లేశం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాములు, డ్రైవర్ ప్రవీణ్, ఎస్. శ్రీను, జగదీశ్వర్, ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం వద్దు -పర్యావరణం మనకు ముఖ్యం

**నేత్ర స్కిన్ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ హార్షిణి పెనాల యాజమాన్యం**



జగిత్యాల ప్రతినిధి జూన్ 24 (ప్రజాకలం)

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని నేత్ర స్కిన్ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్.హర్షిణి పెనాల కోరారు. జగిత్యాలలోని నేత్ర స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్యులు, యాజమాన్యం, సిబ్బంది కలిసి బుధవారం ప్లాస్టిక్ వాడకం వద్దు - పర్యావరణం మనకు ముఖ్యం అనే సందేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్నాయని వారు తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే సింగిల్ - యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని వైద్య నిపుణులు డా.హర్షిణి పెనాల సూచించారు. ప్లాస్టిక్ సంచుల స్థానంలో వస్త్ర లేదా జూట్ బ్యాగులను ఉపయోగించాలని డా.హర్షిణి పెనాల ప్రజలను కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, చిన్న చిన్న మార్పుల ద్వారా పెద్ద ఫలితాలను సాధించవచ్చని హర్షిణి పెనాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు సంపత్ కుమార్, సుభాన్, వంశీ, సిబ్బంది అలేఖ్య, ప్రణీత, మనోజ్, నరేందర్ పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# మెరుగైన విద్యుత్ సేవల కోసం నూతన భవనం

**– టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**



పెద్దపల్లి,జూన్ 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా పెద్దపల్లిలో నిర్మిస్తున్న నూతన సర్కిల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న వివిధ విభాగాలు, పరిపాలనా బ్లాకులు,సిబ్బంది కోసం కల్పిస్తున్న సౌకర్యాలు,విద్యుత్ మరియు ఇతర మౌలిక వసతుల కల్పనపై ఆయన సమీక్షించారు.నిర్మాణ పనుల పురోగతి గురించి సివిల్ అధికారులను అడిగి తెలుసుకున్న సీఎండీ,మిగిలి ఉన్న పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.వచ్చే జూలై 15లోపు కార్యాలయాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ నూతన సర్కిల్ కార్యాలయం అందుబాటులోకి రావడం వల్ల పరిపాలనా సామర్థ్యం పెరగడమే కాకుండా,వినియోగదారులకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించే అవకాశం కలుగుతుంది. టీజీఎన్‌పీడీసీఎల్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి మేము ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాము.ఆధునిక వసతులతో కూడిన కార్యాలయాల ద్వారా ఉద్యోగులకు మెరుగైన పని వాతావరణాన్ని కల్పించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు,సివిల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ కాలేజీ లో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు

**పెద్దపల్లి డిసిపి బి భీమ్ రెడ్డి ఐపీఎస్, సిఐ కె ప్రవీణ్ కుమార్**

ధర్మారం, జూన్ 24 : ( ప్రజా కలం ప్రతినిధి ) పెద్దపల్లి జిల్లా ధర్మారం మోడల్ కాలేజీ,స్కూల్ లో రాబోయే అంతర్జాతీయ మత్తు పదార్థాలను వాడకూడదని, వాటి వల్ల కలిగే దుష్ప్రయోజనాల గురించి డ్రగ్స్ రహిత తెలంగాణ గురించి పెద్దపల్లి డిసిపి బి. రామ్ రెడ్డి ఐపీఎస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి సిఐ కె ప్రవీణ్ కుమార్, ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ మోడల్ స్కూల్ యొక్క ప్రిన్సిపల్ రాజ్ కుమార్ పాల్గొన్నారు. డ్రగ్స్ గురించి సమాచారం ఇవ్వాలి అను కుంటే డయల్ 1908 కి గాని లేదా ఈగల్ ఫోర్స్ వాట్స్ ఆప్ నెంబర్ 8712671111 సెల్ ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.



### కొనుగోలు కేంద్రాల్లో జరిగిన అవినీతి ని

# పూర్తి స్థాయిలో విచారణ జరపాలి

**- బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్**



రుద్రంగి, జూన్ 24, (ప్రజాకలం ప్రతినిధి)

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కోటి రూపాయల కుంభకోణం జరిగిందని, ఇప్పటికే ఆరుగురి నిందితులను అరెస్టు చేసారని, అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి దోషులగా తెలిన నిందితులను కఠినంగా శిక్షించాలంటు బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. వారు మీడియా సమావేశం నిర్వహించి పలు విషయాలు మాట్లాడారు. విప్ సొంత గ్రామమైన రుద్రంగిలోనే ఇంత పెద్ద ఎత్తున కుంభకోణం జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీనిపై ఏ పార్టీ కూడ విమర్శించక ముందే కాంగ్రెస్ నాయకులు మా నాయకునికి సంబంధం లేదు అని, ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నారని పత్రిక ప్రకటనలు ఇవ్వడం విడ్డూరంగా ఉ ఒదన్నారు. వేములవాడ నియోజకవర్గానికి ఆయన ఎంఎల్ఏ అవకతవకలు జరుగకుండా చూడాల్సిన భాద్యత లేదా అని ప్రశ్నించారు. కేసిఆర్ హయాంలో మహిళలు ఐకేపి ద్వారా ధాన్యం కొనుగోలు చేయగా అవినీతి జరిగిందా అని మండిపడ్డారు. కొందరు నాయకులు అంటున్నారు రైతులకు నష్టం జరుగలే ప్రభుత్వానికి జరిగిందని, ప్రభుత్వానికి నష్టం జరిగితే ఆ నష్టం తీర్చడానికి ఎరువుల రూపంలో గాని, ఇతరాత్ర వస్తువుల ధరలు పెంచితే ఆ నష్టం రైతుది కాదా ప్రశ్నించారు. గతంలో చిన్న సమస్యలకే ప్రెస్ మీట్లు పెట్టిన ఎమ్మెల్యే, ఇప్పుడు కోట్ల రూపాయల స్కాం జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల కదలికలను గమనించాలి

**- శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో చేయాలి**

**- నేరాల నియంత్రణ, ప్రజా భద్రత, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- రెనోవేషన్ చేసిన మెట్‌పల్లి సర్కిల్ ఆఫీసును ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**





మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 24 (ప్రజా కలం) ఆధునిక సౌకర్యాలతో పునరుద్ధరించిన రెనోవేషన్ చేసిన మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కల్పించిన సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను ఎస్పీ పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి, కార్యాలయ పరిసరాల పరిశుభ్రత,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై సూచనలు చేశారు. పోలీస్ కార్యాలయాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉ ఒడటంతో పాటు, సిబ్బందికి అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్పి సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉ న్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఏ ఓ పి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సి.ఐ కి సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నవెూదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని ,అదేవిధంగా సి సి కెమెరాల ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామశీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి సర్కిల్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు, సి.ఐ లు సురేష్ బాబు,లక్ష్మీ నారాయణ, డీసీఆర్బీ ఎస్.ఐ ప్రదీప్,ఎస్సైలు కిరణ్ కుమార్,అనిల్ ,చిరంజీవి, నవీన్, గంగాధర్,రాజునాయక్, రవికిరణ్, శ్రీధర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలి

**అన్ని రాజకీయ పార్టీల సహకారం అందించాలి**

**సర్ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆదర్శంగా నిలవాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**



జగిత్యాల ప్రతినిధి జూన్ 24 (ప్రజాకలం)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత కోరారు. సర్ కార్యక్రమం అమలులో జగిత్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు. బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి నింపిన ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి సేకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్‌ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు. బీఎల్‌వోలు ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఫారం అందని వారు లేదా పొరపాటున జాబితాలో చేరని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు. బి ఎల్ వో లు బి ఎల్ ఏ లకు పూర్తిస్థాయిలో సర్ కార్యక్రమం పై శిక్షణ కల్పించారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ వాలంటీర్ల సహకారాన్ని కూడా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పుల కోసం ఫారం-8, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6 వినియోగించాలని సూచించారు. సర్ కార్యక్రమంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ లు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాస్కులర్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**- యశోద హాస్పిటల్ సీనియర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్**

పెద్దపల్లి,జూన్ 24 (ప్రజాకలం జిల్లాప్రతినిధి) కాళ్ల నొప్పులు కేవలం మోకాళ్ల నొప్పులు లేదా నరాల బలహీనత అని భావించి నిర్లక్ష్యం చేయడం ప్రాణాపాయానికి దారితీయవచ్చునని,కాళ్లకు రక్త ప్రసరణ తగ్గే వాస్కులర్ డిసీజ్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ హెచ్చరించారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆ యన మాట్లాడుతూ వాస్కుల ర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన యాంపు టేషన్ ఫ్రీ ఇండియా ప్రచారం లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. ఛాతీ నొప్పిని గుండె సమస్యగా ఎలాగైతే గుర్తిస్తారో, అలాగే కాళ్లలో తీవ్రమైన నొప్పి, నడిచినప్పుడు కాళ్లు బిగుతుగా మారడం, చర్మం రంగు మారడం,కాళ్ల వాపులు లేదా వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే అది రక్తనాళాల సమస్య కావచ్చని గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన వారు,ధూమపానం చేసేవారు,మద్యం అలవాటు ఉన్నవారు, అధిక రక్తపోటు,కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు మరియు ఎక్కువ సేపు కదలకుండా కూర్చుని పనిచేసే వారు వాస్కులర్ వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువని ఆయన వివరించారు. వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే 80 నుండి 90 శాతం వరకు మందుల ద్వారానే నయం చేయవచ్చు. సమస్య తీవ్రమైతే శస్త్రచికిత్స అవసరమవుతుంది,కానీ సకాలంలో చికిత్స పొందితే కాలును తొలగించాల్సిన పరిస్థితిని పూర్తిగా నివారించవచ్చని,అకస్మాత్తుగా కాళ్లలో తీవ్రమైన నొప్పి వచ్చినప్పుడు 24 గంటల లోపు స్పందించి సరైన చికిత్స అందితే,రక్తనాళాల్లోని గడ్డలను కరిగించి కాలును కాపాడుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఏదైనా సమస్య ఉన్నప్పుడు స్థానిక వైద్యులను సంప్రదించి,పరిస్థితి తీవ్రతను బట్టి వెంటనే వాస్కులర్ నిపుణులను సంప్రదించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలోని రోగుల కోసం యశోద హాస్పిటల్‌లో ప్రత్యేక అపాయింట్‌మెంట్ సౌకర్యం అందుబాటులో ఉందని,ఈ అవగాహన సదస్సు ద్వారా జిల్లాలో యాంపుటేషన్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని డాక్టర్ ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ ప్రభాకర్ తోపాటు యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది లక్ష్మణ్ లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ తోటలు నాటుకోండి

**- నెల నెలా జీతం లాగా ఆదాయం పొందండి**

పెద్దపల్లి,జూన్ 24(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)రైతులు సాంప్రదాయ పంటలతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా చేపట్టాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. ఆయిల్‌పామ్ ఒక వాణిజ్య పంటగా రైతులకు



దీర్ఘకాలం పాటు నెల నెలా జీతం మాదిరిగా ఆదాయాన్ని అందించే విశిష్టత కలిగి ఉందని తెలిపారు. ఆయిల్‌పామ్ తోటలు నాటిన తర్వాత సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది. అనంతరం ప్రతి నెలా తాజా పండ్ల గుత్తులుఎఫ్ ఎఫ్ బి ఎస్,కోతకు రావడంతో రైతులకు నిరంతర ఆదాయం లభిస్తుంది. మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గుల ప్రభావం తక్కువగా ఉండటంతో పాటు ప్రభుత్వం మరియు ఆయిల్‌పామ్ కంపెనీల సహకారంతో పంటకు భరోసా లభిస్తుందని వివరించారు. ఇటీవల నిర్వహించిన ఆయిల్‌పామ్ శిక్షణ కార్యక్రమాల్లో రైతులకు మొక్కల నాటకం,ఎరువుల యాజమాన్యం,నీటి నిర్వహణ,పురుగులు మరియు వ్యాధుల నివారణ,కోత అనంతర నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే కూరగాయల సాగు,పంటల వైవిధ్యీకరణ ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలపై కూడా రైతులకు సూచనలు అందించారు. రైతులు ఆయిల్‌పామ్ సాగును స్వీకరించి దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని పొందాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి తెలిపారు.

### ప్రభుత్వ భూముల ఆక్రమణలు,

# అక్రమ పట్టాలపై కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,జూన్ 24(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): ప్రభుత్వ భూముల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,ప్రభుత్వ భూముల ఆక్రమణలు,అక్రమ పట్టాలు,భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పోతారం,మైదంబండ గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలపై సమగ్ర విచారణ నిర్వహించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన,సంబంధిత అధికారుల నివేదికలు,అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించగా పోతారం గ్రామంలోని సర్వే నెం.59లో 19 ఎకరాలు 01 గుంటల భూమి,మైదంబండ



గ్రామంలోని సర్వే నెం.113లో 11 ఎకరాలు 02 గుంటల భూమి ప్రభుత్వ భూములుగా నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులు సదరు భూములను ఎప్పుడూ సాగు చేయలేదని,భూములు వారి భౌతిక స్వాధీనంలో కూడా లేవని విచారణలో తేలిన నేపథ్యంలో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలను రద్దు చేసినట్లు తెలిపారు. తదనుగుణంగా సంబంధిత భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని నోషనల్ ఖాతాలో నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఇప్పటికే ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వ్యక్తులపై, ప్రభుత్వ భూములపై అక్రమ హక్కులు పొందేందుకు సహకరించిన మిషన్ భగీరథ మంథని సబ్ డివిజన్ హెల్పర్ గుజ్జుల శ్రీధర్,మంథని ముత్తారం ఎంపిడిఓ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ పాదాల సతీష్,ముత్తారం నరేగా ఫీల్డ్ అసిస్టెంట్ ధూమల శ్రవణ్ వారిపై,అలాగే ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై సంబంధిత చట్టాలు,నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ప్రజా కలం
గురువారం, జూన్ 25, 2026

# ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక శక్తి..

## 10 ఏళ్లలో ఏడుగురు ప్రధానులు

ఒకప్పుడు ప్రపంచాన్ని పాలించిన దేశం. పారిశ్రామిక విప్లవానికి పుట్టినిల్లు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కేంద్ర బిందువు. అలాంటి బ్రిటన్ (యూకే) నేడు తీవ్రమైన ఆర్థిక, సామాజిక సంక్షోభాలను ఎదుర్కొంటోంది. ప్రపంచంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా పేరున్న యునైటెడ్ కింగ్‌డమ్ ప్రస్తుతం వృద్ధి మందగమనం, అధిక రుణభారం, జీవన వ్యయాల పెరుగుదల, ఆరోగ్య వ్యవస్థ ఒత్తిడి, వలసల సమస్యలు, ఉత్పాదకత తగ్గుదల వంటి అనేక సవాళ్లతో పోరాడుతోంది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానాన్ని కలిగి ఉన్న దేశం ఈ పరిస్థితికి ఎలా చేరుకుంది? ఈ ప్రశ్నకు సమాధానం గత కొన్ని దశాబ్దాల విధాన నిర్ణయాలు, రాజకీయ పరిణామాలు, ప్రపంచీకరణ ప్రభావాలు ఇంకా నిర్మాణాత్మక బలహీనతల్లో దాగి ఉంది.బ్రిటన్ రాజకీయాల్లో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న తీవ్ర అస్థిరత మరోసారి ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. బ్రిటన్ తాజా ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తన పూర్తి పదవీ కాలాన్ని పూర్తి చేయకుండానే అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో గత 10 ఏళ్ల వ్యవధిలోనే బ్రిటన్ ఏకంగా ఆరుగురు ప్రధాన మంత్రులను మార్చినట్లయింది. ఒకప్పుడు ప్రపంచాన్ని శాసించిన ఒక అగ్రదేశంలో ఈ స్థాయి రాజకీయ సంక్షోభం తలెత్తడం ప్రజాస్వామ్య వ్యవస్థల స్థిరత్వంపై సరికొత్త చర్చకు దారితీస్తోంది.బ్రిటన్ రాజకీయాల చరిత్రను గమనిస్తే.. 2016 లో జరిగిన బ్రెక్సిట్ రెఫరెండం తర్వాత అక్కడ స్థిరమైన ప్రభుత్వం అనేది లేకుండా మారింది. నాటి ప్రధాని డేవిడ్ కామెరూన్ రాజీనామా తర్వాత తెరిసా మే, ఆపై బోరిస్ జాన్సన్, కేవలం 45 రోజులు మాత్రమే పదవిలో ఉన్న లిజ్ ట్రస్, ఆ తర్వాత భారత సంతతికి చెందిన రిషి సునక్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు పదవుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇటీవలే లేబర్ పార్టీని భారీ విజయంతో అధికారంలోకి తెచ్చిన కీర్ స్టార్మర్ సైతం దేశంలోని ఆర్థిక సవాళ్లు, అంతర్గత రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఐదేళ్ల పూర్తి టర్మ్ ముగియకుండానే తప్పుకోవడంతో బ్రిటన్ పతనావస్థకు ఈ సంక్షోభం అద్దం పడుతోంది.సరిగ్గా ఇదే 10 ఏళ్ల కాలంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం సాధించిన రాజకీయ స్థిరత్వాన్ని ఇక్కడి పరిణామాలతో పోల్చి చూపిస్తున్నారు. లండన్ వీధుల్లో ప్రధానుల మార్పిడి ఒక ప్రహసనంగా మారిన తరుణంలో.. భారత్‌లో మాత్రం ఇదే దశాబ్ద కాలంలో కేవలం ఒకే ఒక్క ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో స్థిరమైన పరిపాలన సాగుతోంది. ఈ రాజకీయ స్థిరత్వమే అంతర్జాతీయంగా భారతదేశ ఆర్థిక వృద్ధికి, దౌత్యపరమైన విజయాలకు ప్రధాన ఇంధనంగా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు బ్రిటన్ వంటి సంప్రదాయ ప్రజాస్వామ్య దేశాలు నాయకత్వ మార్పులతో, విధానపరమైన అస్థిరతతో కొట్టుమిట్టాడుతుంటే.. భారతదేశం వరుసగా మూడోసారి ఒకే నాయకత్వాన్ని ఎన్నుకుని స్థిరమైన విధానాలతో ముందుకు సాగుతోంది. కీర్ స్టార్మర్ రాజీనామాతో బ్రిటన్ తదుపరి ప్రధాని ఎవరనే ఉత్కంఠ నెలకొనగా.. గ్లోబల్ ఇన్వెస్టర్లు మాత్రం స్థిరత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన భారత్ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి.20వ శతాబ్దం మధ్య వరకు బ్రిటన్ తయారీ రంగంలో అగ్రగామిగా ఉండేది. అయితే కాలక్రమేణా భారీ పరిశ్రమలు క్షీణించాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఫైనాన్స్, బ్యాంకింగ్, సేవల రంగాలపై ఆధారపడిపోయింది.ప్రత్యేకించి లండన్ నగరం ప్రపంచ ఆర్థిక కేంద్రంగా ఎదిగింది. కానీ ఈ మార్పు దేశంలోని మిగతా ప్రాంతాలకు సమాన అభివృద్ధిని తీసుకురాలేకపోయింది. ఫలితంగా లండన్ అభివృద్ధి చెందుతుండగా, ఇతర ప్రాంతాలు వెనుకబడ్డాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత పరిస్థితులు మారడం ప్రారంభమయ్యాయి. అమెరికా ఆ తరువాత చైనా వంటి దేశాలు ఆర్థికంగా బలపడటంతో బ్రిటన్ తన ఆధిపత్యాన్ని క్రమంగా కోల్పోయింది. అయినప్పటికీ, ఆర్థిక సేవలు, బ్యాంకింగ్ రంగం, విద్య, సాంకేతికత వంటి రంగాల ద్వారా ప్రపంచంలో ప్రాధాన్య స్థానాన్ని కొనసాగించింది.బ్రిటన్ ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షోభానికి ప్రధాన కారణం ఉత్పాదక రంగం బలహీనపడటం. గత మూడు దశాబ్దాలుగా తయారీ పరిశ్రమల ప్రాధాన్యం తగ్గిపోయింది. పరిశ్రమలు తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయగల దేశాలకు తరలిపోయాయి.దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ అధికంగా ఫైనాన్షియల్ సర్వీసులపై ఆధారపడిపోయింది. ముఖ్యంగా లండన్ నగరం కేంద్రంగా బ్యాంకింగ్,ఇన్వెస్ట్‌మెంట్ రంగాలు విస్తరించాయి.కానీ ఈ రంగాలు దేశవ్యాప్తంగా సమాన అభివృద్ధిని తీసుకురాలేకపోయాయి.లండన్ సంపన్నంగా మారుతుంటే, ఇతర ప్రాంతాలు వెనుకబడిపోయాయి. 2008 ప్రపంచ ఆర్థిక మాంద్యం బ్రిటన్‌కు పెద్ద దెబ్బగా మారింది.బ్యాంకింగ్ రంగంపై అధిక ఆధారపడటం కారణంగా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది.ఆ తర్వాత ప్రభుత్వం భారీ వ్యయ నియంత్రణ విధానాలను అమలు చేసింది. ప్రభుత్వ ఖర్చులను తగ్గించడం వల్ల ఆరోగ్యం, విద్య, స్థానిక సంస్థలు, సామాజిక సంక్షేమ రంగాలు నిధుల కొరతను ఎదుర్కొన్నాయి.ఈ ప్రభావం ఇప్పటికీ కనిపిస్తూనే ఉంది. ప్రజా సేవల నాణ్యత క్రమంగా పడిపోయింది.బ్రిటన్ ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే దీర్ఘకాలిక నిర్మాణాత్మక సంస్కరణలు అవసరం.ఉత్పాదక రంగాన్ని పునరుద్ధరించడం,టెక్నాలజీ రంగంలో పెట్టుబడులు పెంచడం,గృహ నిర్మాణాలను వేగవంతం చేయడం,విద్య నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టడం కీలకం.అలాగే ప్రాంతీయ అసమానతలను తగ్గించి లండన్ వెలుపల ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.బ్రిటన్ ఒక్కసారిగా కుప్పకూలిపోతున్న దేశం కాదు. కానీ గత కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన నిర్మాణాత్మక సమస్యలు ఇప్పుడు స్పష్టంగా బయటపడుతున్నాయి. ఒకప్పుడు ప్రపంచాన్ని నడిపించిన దేశం, నేడు తన ఆర్థిక భవిష్యత్తును తిరిగి నిర్వచించుకోవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది.ఈ సంక్షోభం నుంచి బయటపడగలదా లేదా అనేది రాబోయే సంవత్సరాల్లో తీసుకునే రాజకీయ, ఆర్థిక నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం మాత్రం బ్రిటన్ ఒక కీలక మలుపు వద్ద నిలబడి ఉంది.

## అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు ఎస్సీ

# లా పట్టభద్రుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**– జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్.**



పెద్దపల్లి,జూన్ 24(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో మూడు సంవత్సరాల శిక్షణ పొందుటకు గాను 2026-27 సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాలకు చెందిన అర్హత కలిగిన లా పట్టభద్రుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అభ్యర్థులు జూన్ 20,2026 నుండి జూలై 3,2026 వరకు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో మూడు సంవత్సరాల శిక్షణకు ఎంపికైన లా పట్టభద్రులకు నెలకు రూ.3,000 స్టైఫండ్‌తో పాటు పుస్తకాలు,ఫర్నిచర్ కొనుగోలుకు రూ.50,000 ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు.అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.2 లక్షలకు మించరాదని,షెడ్యూల్డ్ కులానికి చెందిన వారై ఉండాలని,లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని తెలిపారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం,లా గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్,బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్,ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా జతపరచాలని సూచించారు.ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ జూన్ 20, 2026 నుండి ప్రారంభమై జూలై 31,2026తో ముగుస్తుందని,అభ్యర్థుల ఎంపిక ఆగస్టు 10,2026న నిర్వహించబడుతుందని తెలిపారు.అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం,కలెక్టర్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు,గది నెం.232,సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం పెద్దపల్లి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆసుపత్రులు డీఆర్‌ఏ నుంచి అనుమతి పత్రాలు పొందాలి

**జగిత్యాల జిల్లా వైద్యాధికారి సుజాత - జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహణ**

జగిత్యాల ప్రతినిధి జూన్ 24 (ప్రజాకలం)

ఆసుపత్రులు డీఆర్‌ఏ నుంచి అనుమతి పత్రాలు పొందాల్సి ఉంటుందని జగిత్యాల జిల్లా వైద్యాధికారి సుజాత వెల్లడించారు. జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. సుజాత అధ్యక్షతన జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి కమిటీ సభ్యులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. సుజాత మాట్లాడుతూ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్లకు హెచ్చరిక నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. స్కానింగ్ సెంటర్ల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే ముందు సంబంధిత ఆసుపత్రులు డీఆర్‌ఏ నుంచి అనుమతి పత్రం పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అలాగే పీసీ-పీఎన్‌డీటీ చట్టం కింద అనుమతులు, దరఖాస్తులు, పునరుద్ధరణ ప్రక్రియలన్నీ ఆన్‌లైన్‌లోనే సమర్పించాలని సూచించారు. ప్రతి నెల ఫారం-ఎఫ్ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, ప్రతి నెల 5వ తేదీలోపు సంబంధిత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యాలయాల్లో సమర్పించాలని తెలిపారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ,



స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నిబంధనలు, విధివిధానాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో 82 స్కానింగ్ సెంటర్లకు అనుమతులు మంజూరైనట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, ఏఓ డాక్టర్ టి. నరేంద్ర, సీనియర్ గైనకాలజిస్టులు డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ విశ్వభారతి, డాక్టర్ ప్రీతం, శిశు వైద్య నిపుణుడు డాక్టర్ దీపక్ రెడ్డి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఏనుగంటి రాజేశం, హెల్త్ ఎడ్యుకేటర్లు రవీందర్ రాథోడ్, శ్యామ్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ దరఖాస్తులను నిర్దేశిత

# గడువులోగా పరిష్కరించాలి

**– రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్**

**– భూ భారతి,ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు**




పెద్దపల్లి,జూన్ 24(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):రెవెన్యూ సంబంధిత దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ రెవెన్యూ కొప్పుల వెంకట్ రెడ్డితో కలిసి రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ,రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.భూ భారతి,ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.కులం,ఆదాయం, నివాసం తదితర మీ సేవ ధ్రువపత్రాలను తప్పనిసరిగా 30 రోజులలోపు జారీ చేయాలని,ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు.60 రోజులకుపైగా పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని ఆదేశించారు.సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి జూలై 10వ తేదీలోగా అన్ని అర్హ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా,వేగవంతంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులు సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాధాబైనామ దరఖాస్తులన్నింటినీ జూలై 5వ తేదీలోగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి,భూ భారతి,రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని,పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణతో క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నాణ్యత,పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్డీవోలు గంగయ్య,సురేష్,కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, జిల్లాలోని తహసీల్దార్లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల భద్రత కోసం

# 'వన్ మినిట్ రూల్' పోస్టర్ ఆవిష్కరణ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 24 (ప్రజాకలం) విద్యుత్ ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న 'వన్ మినిట్ రూల్' పోస్టర్‌ను జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం మెట్‌పల్లి డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇటీవల ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి 'వన్ మినిట్ రూల్'ను ప్రవేశపెట్టారు ఈ నిబంధన ప్రకారం విద్యుత్ ఉద్యోగులు ఏ పనిని ప్రారంభించే ముందు కనీసం ఒక నిమిషం సమయం తీసుకుని, ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడిందని నిర్ధారించుకోవాలి. అనంతరం మాత్రమే పనులు చేపట్టాలని సూచించారు.ఈ విధానం ద్వారా విద్యుత్ ప్రమాదాలను గణనీయంగా తగ్గించి, ఉద్యోగుల ప్రాణ భద్రతను మెరుగుపరచడం లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ మధుసూదనం, ఏఈలు, ఏడీలు, విద్యుత్ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని కలెక్టర్ కు వినతి

**- బీసీ సంక్షేమ అనుబంధ సంఘం నాయకులు**



ధర్మపురి, జూన్ 24 : ( ప్రజా కలం ప్రతినిధి ) జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీని ప్రైవేట్ పాఠశాల లు ఇవ్వడం లేదు వెంటనే 100% రాయితీలు ఇచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని బుధవారం రోజున బీసీ సంఘాల ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్, బీసీ యువజన సంఘం నాయకులు మాదాసు, సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు కుటుంబ ఆదర్శ్ కలిశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల పిల్లలకు పూర్తి ఉచిత విద్యను అందించాల ని ఆదేశాలు జారీ చేయగా దానికి అనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వు లు ఇయ్యగా ప్రైవేట్ పాఠ శాలలు పూర్తిస్థాయి లో ఫీజు మాఫీ చేయడం సాధ్యం కాదని 10 నుండి 20% మాత్రమే మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. సమా జానికి ఉపయోగపడే జర్న లిస్టుల పిల్లలకు ఉచిత విద్య ఎంతైనా అవసరం ఉంది కావున పూర్తిస్థాయి ఫీజులు మాఫీ చేసే విధంగా తమరు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందని బీసీ సంక్షేమ అనుబంధ సంఘం నాయకులు కోరారు.

# మగ్గిడి మోడల్ స్కూల్ లో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు

**- మాడల్ స్కూల్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మపురి ఎస్సై జి మహేష్**



ధర్మపురి, జూన్ 24 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం మగ్గిడి మోడల్ స్కూల్ లో శుక్రవారం రోజున విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్య క్రమం లో ధర్మపురి ఎస్సై జి మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దే శించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వినియోగం యువత ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమే కాకుండా వారి విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్తు పై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. మత్తు పదా ర్థాల బారిన పడిన యువత సామాజిక, ఆర్థిక, మానసిక సమస్యలను ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలు, నైతిక విలు వలపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం లోని ప్రతి ఒక్కరూ కలిసి యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడా ల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. అలాగే తమ పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖకు తెలియజేయాలని కోరారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొ న్నట్లు ధర్మపురి ఎస్సై జి మహేష్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ కు తీవ్ర గాయాలు

అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. నక్కపల్లి, ఎం.ఆర్.ఓ.కార్యాలయం సమీపంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను కారు ఢీకొంది. ఘటన సమయంలో కారులో నలుగురు ప్రయాణీకులు వున్నారు. ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి.
మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని నక్కపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కారు వైజాగ్ నుండి రాజమండ్రి వెళ్తుండగా ఘటన జరిగింది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంకీ రెస్క్యూ సెంటర్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్, జూన్ 24(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామ గ్రామంలోని గండిరామన్న హరితవనంలో గల మంకీ రెస్క్యూ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోతుల పట్టివేతకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పట్టుకున్న కోతులు, పునరావాసం, అందుబాటులో ఉన్న మంకీ క్యాచర్స్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య

### - ప్రొసీడింగ్ అందజేసిన డీఈఓ



ప్రజా కలం న్యూస్ (గద్వాల ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించుటకు జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి ప్రొసీడింగ్ ను బుధవారం జర్నలిస్టులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అనేక మంది జర్నలిస్టులు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారని, పత్రికలు, టీవీ యాజమాన్యాల నుంచి తగిన ఆర్థిక సహాయం అందకపోవడంతో కుటుంబ పోషణతో పాటు పిల్లల విద్యాభారం మోయడం కష్టంగా మారిందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా ఖర్చులు గణనీయంగా పెరిగిపోవడంతో జర్నలిస్టుల పిల్లల చదువులు కొనసాగించడం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునే దిశగా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వారి పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని డీఈఓను కోరాగా జర్నలిస్టు పిల్లలకు ఒకరికి ఉచితంగా, మరొకరికి 50 శాతం ఫీజులో రాయితీ ప్రొసీడింగ్ ను జర్నలిస్టులకు అందజేశారు. ప్రొసీడింగ్ కాఫీ, అక్రిడేషన్ కార్డు జిరాక్స్ కాపీలను సంబంధిత పాఠశాలలో ఇవ్వాలని, ఈ అవకాశాన్ని ప్రతి అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు వినియోగించుకోవాలని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లు పెద్ద ఇస్మాయిల్, ముకుందరావు, బలరాం, కృష్ణ, మహేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాడు లో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజా కలం న్యూస్ (గద్వాల ప్రతినిధి) ధరూర్ మండలం గార్లపాడు గ్రామం సర్పంచ్ పరిమల శివరాజ్ ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ నెలపూజ పోలమ్మ అవ్వ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా హాజరైన.. తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక చైర్ పర్సన్ సరితతిరుపతయ్య శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ పోలమ్మ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గార్లపాడు గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు.వారితో పాటు.. గార్లపాడు సర్పంచ్ పరిమల శివరాజ్ అదిమల్లారెడ్డి పటేల్ శ్రీనివాస్, గుడ్డెందొడ్డి సర్పంచ్ పద్మావతి నర్సింహులు, పెద్దపల్లి సర్పంచ్ శిరీష, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, తోటరాముడు, మల్లేష్,ఆంజనేయులు, పోస్ట్ వెంకటరెడ్డి, నాగేందర్, ప్రహల్లద్, రాధాకృష్ణ, జంగిలప్ప, వినోద్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిగ్వలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ ,జూన్ 24(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కుభీర్ మండలం నిగ్వ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి ఇళ్లను పరిశీలించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అర్హత గల పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ సౌకర్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని అన్నారు,ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య ను బలోపేతం చేయవచ్చు

### – ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ



ఎండపల్లి, జూన్ : ( ప్రజా కులం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో బుధవారం రోజున ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు. ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ క్రమశిక్షణ నాణ్యమైన విద్య ద్వారానే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవచ్చని మండల విద్యాధికారి హరి కృష్ణ వివరించారు. ప్రభుత్వ పాఠశాల లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు క్రమ శిక్షణ తో కూడిన నాణ్యమైన విద్య అందించడం ద్వారానే ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయవచ్చని ఎండపల్లి మండల విద్యా ధికారి సముద్రాల హరికృష్ణ అన్నారు. బుధవారం రోజున ప్రాథమిక పాఠశాల గుల్లకోట ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి అధ్యక్షత న జరిగిన పాఠశాల కరపత్ర ఆవిష్కరణ ప్రత్యేక కార్య క్రమం లో పాల్గొన్న అనంత రం ఆయన మాట్లాడుతూ గుల్లకోట ప్రాథమిక పాఠశాల లో క్రమశిక్షణ ఉత్తమమైన బోధన రంగురంగుల టీషర్టు ఆకట్టుకునే ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం బోధన, బోధనేతర కార్య క్రమాల నిర్వహణ ద్వారా తల్లిదండ్రుల గ్రామస్తుల విశ్వాసాన్ని చూరగొన్న ఫలితంగానే జిల్లాలో రాష్ట్రం లో ఉత్తమ ప్రాథమిక పాఠ శాలగా ఖ్యాతిని గడిచిందని తెలిపారు. రాష్ట్రంలోనే ఉన్నతమైన స్థానాన్ని సాధించడం అభినందనీయ మని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించడం వలన పాఠశాల లో 190 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని జిల్లాలోనే అత్యధిక ప్రాథ మిక విద్యార్థులు కలిగిన పాఠశాలగా తీర్చిదిద్దిన ప్రధా నోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ని ఉపాధ్యాయ బృందం అభినందించారు. గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ చందూరి రాజిరెడ్డి లాంటి ప్రధానోపా ధ్యాయులు ఈ పాఠశాలకు రావడం మా గ్రామ అదృష్ట మని రాజిరెడ్డి వచ్చినప్పటి నుండి పాఠశాల అన్ని రంగా లలో అభివృద్ధి చెందిందని అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందాన్ని ఏకతాటిపై నడిపిస్తూ తల్లి దండ్రులకు గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాల పై విశ్వా సం కల్పించారని అన్నారు ప్రైవేటు కార్పొరేట్ పాఠ శాలలకు దీటుగా ప్రధానోపాధ్యాయులు తన చొరవతో లక్షలాది రూపాయల విరా ళాలు దాతల ద్వారా సేక రించి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని అభి నందించారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్ రమాదేవి, ఆర్ మాలతి, వి ప్రశాంత్, ఎన్ నరేష్ కుమార్, తో పాటు ఉప సర్పంచ్ జయమ్మ వార్డు సభ్యులు ప్రీ ప్రైమరీ శిక్షకు రాలు శిరీష తదితరులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు.

# ప్రతి సంక్షేమ పథకం పేదలందరికీ చేరాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష

### – "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి.

నిర్మల్ జూన్ 24(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రతి సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలో పేదలందరికీ చేరాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అని "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి అన్నారు.



"ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ముందుగా 99 రోజుల ప్రణాళికలో శాఖల వారిగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి ఫోటో గ్యాలరీని కలెక్టర్, అధికారులతో కలిసి తిలకించారు. శాఖల వారిగా చేపట్టిన కార్యక్రమాల వివరాలు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, అన్ని శాఖలు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు అన్ని శాఖల అధికారులు విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ శాఖల వారీగా సంబంధిత పథకాలు, సంక్షేమ ఫలాలు అన్ని అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. స్పష్టమైన ప్రణాళికతో ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు వెల్లడించిన నివేదికలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు శాఖ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల వల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. ఇన్నోవేటివ్ ఆలోచనలతో అధికారులు ముందుకు సాగాలన్నారు.

ప్రజల సమిష్టి భాగస్వామ్యం, అధికారుల కృషితోనే "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" విజయవంతం.

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి భాగస్వామ్యం, అధికారుల కృషితోనే "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు, గ్రామ, వార్డు సభలు, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, అరైవ్ అలైవ్ కార్యక్రమం, రైతు, మహిళా శిశు సంక్షేమ, విద్యా ఆరోగ్య, సంస్కృతిక, పర్యావరణ వారోత్సవాల పేరిట విస్తృత కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామ, వార్డు సభలు నిర్వహించి అధికారులంతా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించినట్లు వివరించారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న అంశాలను పరిష్కరించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పంటల దిగుబడి అధికంగా వచ్చిందని, అధికారుల సమన్వయంతో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని పంటలను కొనుగోలు చేశామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం నిల్వ ఉంచేందుకు అవసరమైన గోదాములను నిర్మిస్తామని చెప్పారు. రెవెన్యూ కు సంబంధించిన అంశాలన్నీ తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే,భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి



ప్రజా కలం న్యూస్ గద్వాల ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా కెటి దొడ్డి మండల కేంద్రంలో పాగుంట గ్రామం లో క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించిన డికె.స్నిగ్ధ రెడ్డి ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటమిలో సమానంగా స్వీకరించాలి.దేశ ప్రతిష్టను పెంచుతూ క్రీడాకారులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖేలో ఇండియా కార్యక్రమం తీసుకొని నూతన ఉత్తేజాన్ని యువతలో నింపుతున్నారు. ఓడిపోయిన వారు కృంగిపోకుండా గెలుపు దిశగా పయనించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తేజపరుస్తూ ప్రోత్సహిస్తున్నారు. విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని కోరారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే,ఓడిపోయినా నిరుత్సాహ పడకుండా స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి, ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల క్రీడా నైపుణ్యంతో జిల్లా, జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,మండల అధ్యక్షుడు శ్రీ పాద రెడ్డి, పాగుశీట సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ నర్సిరెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు ఎర్ర బీమ్ రెడ్డి,బబుల్ రెడ్డి ,హన్మి రెడ్డి, దేవేందర్,సూర్య కాంత్ రెడ్డి, కృష్ణ కాంత్, నబీ సాబ్, పవన్, కొండన్న,గోవిందు,బెల్లం నరసింహులు రామకృష్ణ, సతీష్, తిరుమల్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీరుకు ఎంపికైన ఉలిగేపల్లి విద్యార్థి

ప్రజా కలం న్యూస్ (గద్వాల ప్రతినిధి)



జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన గుర్రాల తిమ్మయ్య నరోజ దంపతులు కుమారుడుగుర్రాల శ్రీను భారత సైన్యంలో అగ్నివీరు నియమాకం ప్రక్రియలో విజయం సాధించి 2026 జూన్ మహారాష్ట్రలోని ఆర్మీ సెంటర్కు ఎంపికయ్యారు.ఈ విద్యార్థి బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి ఇంటర్మీడియట్ గద్వాలలోని ప్రైవేట్ కళాశాలలో చదివాడు.2025 నిర్వహించిన అగ్ని వీరు ఆర్మీ రిక్రూట్మెంట్ లో పాల్గొని అర్హత సాధించి భారత సైన్యంలో ఎంపిక కావడం పాఠశాలకే కాకుండా గ్రామాన్ని కూడా గర్వకారణమైంది.గ్రామానికి చెందిన డిగ్రీ లెక్చరర్ హనుమంతు మాట్లాడుతూ విద్యార్థి విజయానికి గ్రామస్తులు ప్రోత్సహం మార్గదర్శకత్వం ఎంతో దోహద పడింది.గ్రామానికి చెందిన జి శీను మహారాష్ట్రలోని ఆర్మీ సెంటర్ కు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అని యువత దేశ సేవ పట్ల ఆసక్తి సైన్యంలో చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని దేశానికి సమాజానికి సేవ చేయాలనిఆశీర్వదించారు.

# షార్ట్ సర్క్యూట్ తో బూడిదైనా టైలరింగ్ దుకాణము

### – సుమారు 10 లక్షల రూపాయల నష్టం

### – బాధితుడికి 50వేల రూపాయలు అందచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శెంకర్

### – ఎమ్మెల్యే స్ఫూర్తితో 6వ వార్డు సభ్యులు శివగళ్ల ప్రవీణ్ 10వేల రూపాయల సహాయం

(నందిగామ జూన్ 24 (ప్రజా కలం):ప్రతినిధి





నందిగామలో గ్రామంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ తో కాళి బూడిదైనా టైలరింగ్ దుకాణము సుమారు 10 లక్షల రూపాయలు విలువచేసే మిషనరీలు మరియు దుస్తులు దగ్ధం అయ్యాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధితుడు దర్గా సందీప్ కుటుంబానికి 50 వేల రూపాయలు సహాయం అందజేసాడు నష్టపోయిన కుటుంబానికి మానవతాదృక్పథం తో చేయూతనందించాలని టైలర్ షాప్ తో స్వయం ఉపాధి పొందుతున్న సంపత్ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. మానవతామూర్తులు దాతలు స్పందించి అగ్ని ప్రమాదంలో నష్టపోయిన సంపత్ కుటుంబానికి హసరాగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే స్ఫూర్తితో నందిగామ గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యుడైన శివగళ్ల ప్రవీణ్ 10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసారు యువ నాయకుడు శివ గల ప్రవీణ్ సేవాస్ఫూర్తిని గ్రామస్తులు అభినందించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, సిడి తండ మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ చాకలి నర్సింలు, ఎస్సై దేవరాజ్, వార్డు సభ్యులు చించెట్టి లతశివకుమార్ గౌడ్,అగ్గిప్రసాద్ గౌడ్, శివగల్ల సురేష్, బొమ్మగళ్ళ నర్సింలు,కిట్టు, నాయకులు పిట్టల రాములు, బి కృష్ణ యాదవ్, యువ సత్తా లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## తినుబండారాల దుకాణదారులంతా తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

### – పట్టణంలోని మిఠాయి దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారి టి. సునీత

### – గడువు ముగిసిన, లేబుళ్లు లేని ఆహార పదార్థాల గుర్తింపు

నిర్మల్ జూన్ 24(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సునీత పట్టణంలోని మిఠాయి దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దాడులలో పలు దుకాణాలలో గడువు తీరిన మిఠాయిలు, చాక్లెట్లు, లేబుళ్లు లేని ఆహార పదార్థాలను గుర్తించారు. ఆయా మిఠాయి దుకాణాలపై తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. దుకాణదారులంతా ఆహార పదార్థాలకు సంబంధించి లేబుళ్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆహార పదార్థాల గడువు ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ, గడువు తీరిన ఆహార పదార్థాలను దుకాణాల నుంచి తొలగించాలని తెలిపారు.



## పసి పిల్లల ఉసురు తీసిన నిందితుడికి బెయిలా..?

- బాధిత కుటుంబానికి అండగా మహిళల ఆందోళన
- బెయిల్ రద్దు చేయాలంటూ వరంగల్ కమిషనరేట్ ముట్టడి
- సంచలనం సృష్టించిన స్విమ్మింగ్ పూల్ హత్య కేసులో న్యాయం చేయాలని డిమాండ్

హన్మకొండ , జూన్ 24: (ప్రజా కలం ప్రతినిధి )

అయినవోలు మండలం పున్నెలు గ్రామంలో సంచలనం సృష్టించిన భార్య, ఇద్దరు చిన్నారుల హత్య కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు కావడంపై



తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పసిపిల్లల ప్రాణాలు బలిగొన్న ఈ కేసులో నిందితుడికి బెయిల్ ఇవ్వడాన్ని నిరసిస్తూ మహిళలు పెద్ద ఎత్తున వరంగల్ పోలీస్ కమిషనరేట్‌ను ముట్టడించారు. మృతురాలి తల్లిదండ్రులకు మద్దతుగా వివిధ మహిళా సంఘాల నాయకులు, గ్రామస్తులు, మహిళలు ఆందోళనకు దిగారు. స్విమ్మింగ్ పూల్‌లో భార్యతో పాటు ఇద్దరు చిన్నారులను హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడికి బెయిల్ మంజూరు కావడం బాధిత కుటుంబానికి తీవ్ర మనోవేదన కలిగించిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధితురాలి తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ కుమార్తెతో పాటు అమాయక చిన్నారుల ప్రాణాలను బలిగొన్న నిందితుడిని చట్టం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిందితుడికి మంజూరైన బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరారు. ఆందోళనకారులు మాట్లాడుతూ, మహిళలు, చిన్నారులపై జరిగే దారుణ ఘటనల్లో నిందితులకు సులభంగా బెయిల్ లభించడం సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. "పసిపిల్లల ప్రాణాలను బలిగొన్న కేసులో న్యాయం జరగాలి... నిందితుడి బెయిల్ రద్దు చేసి కఠిన శిక్ష విధించాలి" అంటూ మహిళలు నినాదాలు చేశారు.

## అధికారులందరూ సార్ వర్క్‌ను ప్రాధాన్యతగా తీసుకొని పనిచేయాలని

### -ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫార్మ్స్ ను అందించాలని
### -కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి

కందుకూరు, జూన్ 24, (ప్రజా కలం)

అధికారులందరూ సార్ వర్క్ ను ప్రాధాన్యతగా తీసుకొని పనిచేయాలని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు. 25 నుండి సార్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఏ ఈ ఆర్ ఓ,బిఎల్ ఓ సూపెర్వైసోర్స్ , ఆర్డీవో కార్యాలయం



సిబ్బందితో ఎంపీడీవో హాల్ కందుకూరు వద్ద మహేశ్వరం నియోజకవర్గ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సార్ లో భాగంగా బిఎల్ఓ లు ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫార్మ్స్ ను ( గణన ఫారాన్ని) అందించాలని సూచించారు. అధికారులందరూ సార్ వర్క్ ను ప్రాధాన్యతగా తీసుకొని పనిచేయాలని సూచించారు. బిఎల్ఓ లు అందరూ చనిపోయిన, శాశ్వతంగా ఊరు వదిలి వెళ్ళిన, డబుల్ ఓటర్ల జాబితా ను తయారు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల నుంచి బి ఎల్ ఏ ల బి ఎల్ ఓ ల కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సార్ కు సంబంధించిన మొత్తం మెటీరియల్లు బి ఎల్ ఓ ల కు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మార్వో గోపాల్ , మహేశ్వరం ఎమ్మార్వో చిన్న అప్పల నాయుడు,బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరా దేవి, సరూర్ నగర్ ఎమ్మార్వో వేణు గోపాల్, జలపల్లి కమిషనర్ వెంకట్రామ్, బడంగ్ పేట్ కమిషనర్ సమ్మయ్య సరూర్ నగర్ సర్కిల్ - శ్రీనివాస్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ నరేష్, కందుకూరు మండల డీటీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
ప్రకటనలకు ఆహ్వానం
క్లాసిఫైడ్స్
లీగల్ నోటీసులు
ప్రారంభోత్సవం
స్వదేశాగమనం
షష్టిపూర్తి మహోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
షష్టిపూర్తి మహోత్సవం
వివాహ మహోత్సవం
శ్రద్ధాంజలి
పదవీ విరమణ
ప్రజా కలం TV
అన్ని రకముల ప్రకటనలకు సంప్రదించండి
94403 52123, 9010972526
79939 41570, 80083 72900
95535 39999, 98490 07793

## విద్యాశాఖ సమీక్ష సమావేశం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో శంకర్ నాయక్, మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి

( వరంగల్/ పర్వతగిరి) జూన్ 24, ప్రజాకలం ప్రతినిధి

పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో గవర్నమెంట్ అండ్ ప్రైవేట్ పాఠశాలల హెడ్మాస్టర్ లతో పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పర్వతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు అందరు కృషి చేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరము అనుమతించబడిన ప్రీ ప్రైమరీ పాఠశాలల వలన ప్రభుత్వ పాఠశాలలు బలపడతాయని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా పెరిగిన విద్యార్థుల నమోదు అంశం పై, నూతనంగా ప్రారంభించబడిన ప్రీ ప్రైమరీ పాఠశాలలో కనీసం 25 మంది విద్యార్థులు ఉండేలా విద్యార్థుల నమోదును పెంచాలని, మధ్యాహ్న భోజన పథకమును పటిష్టంగా అమలుపరచాలని, విద్యార్థులు లేక మూతబడిన పాఠశాలలను బడిబాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని తిరిగి పాఠశాలలు పున



ప్రారంభమయ్యేలాగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ విద్యా సంవత్సరం విద్యాశాఖ అమలుచేసే అన్ని ఆన్లైన్ పనులను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. ఉదయ్ రాజ్ జాతీయ నులిపురుగుల నిర్మూలన అంశంపై మాట్లాడారు. విద్యార్థులకు వచ్చే సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రధానోపాధ్యాయుల కు వివరించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్ కుమార్, అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల హెడ్మాస్టర్లు ఎమ్మార్సి సిబ్బంది పాల్గొన్నారు.

## మైనింగ్ మాఫియాల మాయాజాలంలో మాయమవుతున్న మంగలోని దుబ్బ..!

- ఐనవోలు మండలం కొండపర్తిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- అనుమతులు ఉన్నాయా..? అధికారంలో ఉన్నామన్న ధీమానా..?
- ప్రశ్నించిన వారిపై బెదిరింపులు.. అధికారుల మౌనం ఎందుకు..?



ఐనవోలు, జూన్ 24 : (ప్రజాకలం ప్రతినిధి)

ఐనవోలు మండలం కొండపర్తి గ్రామ శివారులోని మంగలోని దుబ్బ ప్రాంతం అక్రమ మట్టి తవ్వకాలతో క్రమంగా కనుమరుగవుతున్నదనే ఆరోపణలు స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గ్రామానికి చెందిన సహజ వనరులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులు మౌనం వహిస్తుండగా, మట్టి మాఫియా మాత్రం యథేచ్ఛగా తవ్వకాలు కొనసాగిస్తోందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, మంగలోని దుబ్బ ప్రాంతంలో భారీ యంత్రాలతో మట్టిని తవ్వి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

ఈ తవ్వకాలకు సంబంధించి మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులు ఉన్నాయా లేదా అన్న అంశంపై స్పష్టత లేకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్తులు చెబుతున్న వివరాల ప్రకారం, ప్రభుత్వ భూములు మరియు సహజ సిద్ధ నీటి ప్రవాహ మార్గాలకు సమీపంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో వర్షపు నీటి పారుదల వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉండటంతో పాటు, భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ తవ్వకాలపై ప్రశ్నించిన వారిని కొందరు వ్యక్తులు బెదిరింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. "మేము అధికారంలో ఉన్నాం.. మా జోలికి వస్తే చూస్తాం" అంటూ హెచ్చరికలు చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును కాలరాస్తూ భయాందోళనలు సృష్టించడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మంగలోని దుబ్బ గ్రామ పర్యావరణ సమతుల్యతకు, సహజ వనరుల పరిరక్షణకు కీలకమైన ప్రాంతమని, అక్రమ తవ్వకాలు కొనసాగితే భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ భూములను పరిరక్షించి, సహజ వనరులను కాపాడాలని కోరుతున్నారు.

"మంగలోని దుబ్బను మట్టి మాఫియా నుంచి కాపాడేది ఎవరు..? ప్రజల సంపదను రక్షించాల్సిన అధికారులు ఎప్పుడు స్పందిస్తారు..?" అనే ప్రశ్నలు ప్రస్తుతం గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.

## ఛలో కొడంగల్ విజయవంతం చేయాలి

- వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు పిలుపు

(వరంగల్/పర్వతగిరి) జూన్ 24, ప్రజాకలం ప్రతినిధి.



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఎలాంటి కాలయాపన లేకుండా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ నెల 28వ తేదీ ఆదివారం నాడు నిర్వహించతలపెట్టిన ఛలో కొడంగల్ కార్యక్రమాన్ని ఉద్యమకారులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 28 ఆదివారం రోజున చేవెళ్ల వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహా ప్రదర్శనకు వరంగల్ జిల్లా నుండి వంద మంది తగ్గకుండా భారీ ఎత్తున తరలివెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కమిటీ, తన నివేదికను త్వరగా ముఖ్యమంత్రికి సమర్పించాలని చల్లా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ముదురకోల నాగరాజు మాట్లాడుతూ ఫోరం నిరంతర కృషి ఫలితంగానే ఈ కమిటీ ఏర్పాటయిందని గుర్తు చేస్తూ, కాలా పరిమితి లేని కమిటీల పేరుతో ఉద్యమకారుల జీవితాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రభుత్వం ఇకనైనా ఆలస్యం చేయకుండా హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ఉద్యమకారులు మరో ఉధృత పోరాటానికి సిద్ధమౌతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షులు గరుగు రాజు, బుర శ్యామ్ గౌడ్, బొట్ల మధు, ఆకారపు రాములు, బైరి అశోక్, కత్తుల శ్రీనివాస్, గఫార్, వడ్లకొండ రమేష్, మేరుగు వెంకన్న, సంతోష్ బరిగిల విజయ, అర్షం కుమార్, బుద్దె నాగరాజు, జంగం రమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి
- వల్లంకుంట లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

మల్హార్, జూన్ 24 ప్రజాకలం ప్రతినిధి... ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. వల్లంకుంట గ్రామంలో లబ్ధిదారులు కవ్వాలా మంజుల-సంపత్, గడ్డం రవళి-ప్రేమ్ కుమార్‌ల ఇందిరమ్మ ఇళ్లకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆయన



శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కటకం స్వప్న నరేష్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం పోచయ్య, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యురాలు నారా కల్పన, వార్డు సభ్యురాలు సరస్వతి, యూత్ నాయకులు రాజు, అనిల్, ప్రణయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు వ్యాధి బాధితులను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు



( వరంగల్/ పర్వతగిరి) జూన్ 24, ప్రజాకలం ప్రతినిధి.

బుధవారం వరంగల్ ములుగు రోడ్డు సమీపంలోని రెనో ఆస్పత్రిలో క్యాన్సర్ వ్యాధి బారినపడి చికిత్స పొందుతున్న పర్వతగిరి మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామ మాజీ సర్పంచ్ చెడుపాక ప్రభాకర్ పెద్దన్న చెడుపాక దర్గయ్యను ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ జడ్పీటీసీ, సీనియర్ రాజకీయ నాయకులు మేడిశెట్టి రాములు. అనంతరం రెడ్లవాడ నివాసి బాల్యమిత్రులు, ఆర్ యంపీ వైద్యులు ఖలీలుల్ రెహమాన్ కి కాళోజీ కళాక్షేత్రం సమీపంలోని ఓజెస్ హాస్పిటల్ లో శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న రాములు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యుల సూచన మేరకు సరైన ఔషదాలు వాడి త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆస్పత్రిలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని సూచించిన మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు.

## పోగొట్టుకున్న మొబైల్ తిరిగిచ్చినా కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్




మల్హార్. జూన్ 24 ప్రజాకలం ప్రతినిధి... మండలంలోని శభాష్ నగర్ గ్రామానికి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సిహెచ్. అనూష రెండు రోజుల క్రితం తన మొబైల్ ఫోన్‌ను మార్గమధ్యంలో పోగొట్టుకున్నారు. దీనిపై ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'సి ఇ ఐ ఆర్' పోర్టల్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో మొబైల్‌ను ట్రాక్ చేశారు. విజయవంతంగా రికవరీ చేసిన ఫోన్‌ను బుధవారం బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎవరికైనా మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని సులభంగా ట్రాక్ చేసి, తిరిగి అప్పగిస్తామని వారు తెలిపారు.

## యువత మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు

- కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్
- పోలీసుల ఆధ్వర్యంలో గోడపత్రికల విడుదల

మల్హార్, జూన్ 24 ప్రజాకలం ప్రతినిధి...

మండలంలోని యువత గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ఆదేశాల మేరకు



బుధవారం కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన గోడపత్రికలను పోలీసులు విడుదల చేశారు. అనంతరం వాటిని ప్రజలందరికీ కనిపించేలా ప్రముఖ కూడళ్లలో అంటించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ కుమార్ మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా మత్తు అలవాట్లను మార్చుకోలేకపోతుంటే ధైర్యంగా పోలీసులను సంప్రదించవచ్చని, వారికి పోలీసుల ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల పరిధిలో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసులకు అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, అంతేకాకుండా వారికి నగదు బహుమతిని కూడా అందిస్తామని ప్రకటించారు. మత్తు పదార్థాలు అమ్ముతూ యువత జీవితాలతో ఆడుకునే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేందర్ కుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలపై వివక్ష వీడాలి: కౌన్సిలర్ గూగులోతు రమేష్

గజ్వేల్:24 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలపై బీఆర్ఎస్ నాయకులు వివక్ష చూపడం మానుకోవాలని గజ్వేల్ మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ గూగులోతు రమేష్ డిమాండ్ చేశారు.బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 12వ వార్డు కౌన్సిలర్ నరసింహారెడ్డి,9వ వార్డు కౌన్సిలర్ ఉపేందర్



రెడ్డి,7వ వార్డు కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.మల్లన్న సాగర్ నిర్మాణం కోసం తమ గ్రామాలు, ఆస్తులు, జీవనాధారాలను త్యాగం చేసిన ముంపు గ్రామాల ప్రజలకు ఇప్పటికీ న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల విషయంలో బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఆరోపణలు చేస్తూ అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు.8వ వార్డులో జరుగుతున్న భవన నిర్మాణ పనులకు సంబంధించి తమపై వస్తున్న ఆరోపణలను ఖండించిన ఆయన, ఇంటి నిర్మాణాల విషయంలో తాము డబ్బులు డిమాండ్ చేశామని ఎవరైనా నిరూపిస్తే ప్రజాప్రతినిధి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు.గతంలో అధికారంలో ఉన్నవారు అన్ని పదవులు అనుభవించారని,ప్రస్తుతం తాము ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంటే రాజకీయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా ముంపు గ్రామాల ప్రజల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి,సీనియర్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, సమీర్, చెప్యాల శేఖర్, వహీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## "ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

### - అవగాహన సదస్సులో వైద్యుల పిలుపు"

గజ్వేల్:24 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టాలని వైద్య అధికారులు సూచించారు.ఈ మేరకు గజ్వేల్ పట్టణంలోని రైతు వేదికలో శ్రీ గిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పల్లె దవాఖాన వైద్యుల ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గజ్వేల్ల-జ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన,వైస్ చైర్‌పర్సన్,17 వ వార్డు స్థానిక కౌన్సిలర్ కళ్యాణ్‌కర్ పద్మాభాయి



నర్సింగరావు,వార్డు కౌన్సిలర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ,జూన్ 28 (ఆదివారం) నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ఈరోజు పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో ప్రతి చుక్కల కేంద్రానికి అర్హులైన చిన్నారులను తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే జూన్ 29,30 తేదీల్లో బూత్‌లకు రాని పిల్లలను గుర్తించి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు.ప్రతి వార్డు పరిధిలో ఉన్న అర్హులైన చిన్నారులను గుర్తించి,బస్ స్టేషన్ వంటి రద్దీ ప్రాంతాల్లో రూట్ సూపర్వైజర్లు,మొబైల్ బృందాల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని ప్రతి అర్హ చిన్నారికి 100 శాతం పోలియో చుక్కలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కప్ప మమత,గుంటుకు లక్ష్మి,కాముని మురళి,మామిడి శ్రీధర్,డాక్టర్ హిరణ్మయి,ఆశా జ్యోతి,రేవతి, ఏఎన్ఎంలు సరస్వతి,పద్మజ,అరుణ,ఆశా కార్యకర్తలు స్వప్న,మంజుల,అమృత,పద్మ,భావన,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి -ఎంపీ సురేష్ షెట్కర్.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి:: ఎంపీ రఘునందన్ రావు.




సంగారెడ్డి, ప్రతినిధి జూన్ 24:(ప్రజా కలం ): ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ సురేష్ షెట్కర్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుతో కలిసి కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించారు. సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపడుతున్న పనుల్లో జాప్యాన్ని నివారించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అమృత్ పథకం కింద కొనసాగుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు కొత్తగా ఏర్పడిన కోహీర్ మున్సిపాలిటీకి అవసరమైన తాగునీటి కనెక్షన్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్లు మరియు భవనాల శాఖ, జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనుల్లో ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. పీఎం స్వనిధి పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేసి, డ్రోన్ సాంకేతికత వినియోగంపై అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు డ్రోన్లు అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ కింద చెరువుల సుందరీకరణ పనులను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు నారింజవాగు సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులను పారదర్శకంగా, సమర్థవంతంగా వినియోగిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు. ముత్తంగి నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు జాతీయ రహదారి పనులు ఆలస్యం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు. పెద్దాపూర్ రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి--పటాన్‌చెరు మార్గంలో అవసరమైన రహదారి అభివృద్ధి పనులకు సీఆర్ఎఫ్ కింద ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. పీఎం కుసుం, పీఎం సూర్యఘర్ యోజన పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి రైతులు, ప్రజలు సౌర విద్యుత్ వినియోగం వైపు ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టరేట్ భవనంలో కూడా సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు. జిల్లాకు మంజూరైన 12 ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. సంగారెడ్డి– పటాన్చెరు రింగ్ రోడ్డు పరిసర ప్రాంతంలో ఆధునిక చేపల మార్కెట్ ఏర్పాటు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి జిల్లా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తండాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కార్యాలయాలు, నివాస మరియు వాణిజ్య భవనాలలో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ వ్యవస్థల ఏర్పాటుపై విస్తృత అవగాహన కల్పించి ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ జ్యోతి, జిల్లా స్థాయి అధికారులు, జాతీయ రహదారుల సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మ చేసిన అభివృద్ధి బీజేపీ నాయకులకు కనిపించడం లేదా..

**-ఎలాంటి అభివృద్ధి చెయ్యని బిజెపి ఎంపీ వెంటనే రాజీనామా చేయాలి**

**-మహేశ్వరంలో ఎక్కడ చూసినా సబితమ్మ చేసిన అభివృద్ధి**

**-సబితమ్మ పై బిజెపి నాయకులు చేసిన వాక్యాలను ఖండించిన**

**-బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్**

**-సర్పంచ్ నవీన్ కర్రేళ్ల చంద్రయ్య ముదిరాజ్ అంబయ్య**



మహేశ్వరం, జూన్ 24, (ప్రజా కలం).

సబితమ్మ చేసిన అభివృద్ధి బీజేపీ నాయకులకు కనిపించడం లేదా..అని మహేశ్వరం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశ్నించారు. మహేశ్వరం మండల కేంద్రంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనెల 23 మంగళవారం రోజున కొంతమంది బిజెపి నాయకులు మండల కేంద్రంలోని ధర్నా నిర్వహిస్తున్న సందర్భంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఖండిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలో ఉండి తెలంగాణ ప్రభుత్వానికి చేసింది ఏమి అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని రాజీనామా చేయాలని అనడం సిగ్గుచేటు అన్నారు. మహేశ్వరంలో సబితమ్మ చేసిన అభివృద్ధి మీ కండ్లకు కనిపించడం లేదని వారు ప్రశ్నించారు. కనిపించకపోతే కంటి పరీక్ష చేయించుకోండి అని నిలదీశారు, తెలంగాణకు వస్తున్న నిధులు తెలంగాణ ఇవ్వకుండా విభజన హామీలు అమలు చేయకుండా రైతులకు ఎరువులు ,యూరియా డిఏపీ లాంటి కనీస అవసరాలను రైతులను అందించకుండా వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టేసిన బిజెపి నాయకులు గత రెండు సంవత్సరాలుగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గానికి జిల్లాకు ఏమీ అభివృద్ధి నిధులు పనులు చేశారో చెప్పాలన్నారు. ప్రజలను కలవని ఎంపీ ఆయనను కలవాలంటే అపార్ట్మెంట్ ఇవ్వని ఎంపి, తాను ఎంపీ పదవికి ఏమాత్రం అర్హులు కారు, తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తే ప్రజలకు క్షమాపణ చెప్పి అతను రాజీనామా చేయాలని ప్రజల మధ్యన గెలిచి సొంత ప్రయోజనాల కోసం కేంద్రం వద్ద తన పదవిని తాకట్టు పెట్టినందుకు కనీసం మండలంలో 10 నుండి సర్పంచులు గెలుచుకో లేకపోయారు, రాజకీయాలకు అనరులైన బిజెపి నాయకులు ఏం ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని ప్రశ్నించారు. నిన్న చేసిన పత్రిక ప్రకటనలో ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మీడియా ముఖంగా ఉపసరించుకొని క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. నిరంతరం ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకుని అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై అణుచుత వాక్యాలు చేస్తే ఊరుకునేది లేదని సవాల్ విసిరారు. ముందుగా కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ దగ్గరికి వెళ్లి నియోజకవర్గంలోని ఎంపీ ని నిలదీసి నిధులు తీసుకురావాలని తెలియజేశారు. పెల్లి చేసిన అభివృద్ధి పనులు చూడండి . మహే శ్వరం గేట్ నుండి నాలుగు కిలోమీటర్ల సెంట్రల్ లైట్లు ఏర్పాట్లు,. నూతన బస్ డిపో, ఫైర్ స్టేషన్ నిర్మాణం , మోడల్ స్కూల్ నిర్మాణం, ఫార్మసీ కాలేజ్, జూనియర్ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, జూనియర్ అండ్ సీనియర్ కోర్టు ఏర్పాటు, బీసీ ఎస్సీ ఎస్టీ గురుకుల పాఠశాలలో, 306 లో పారిశ్రామిక వాడలు, ఓఆర్ఆర్ నుండి కోళ్ల పడకల్ వరకు రోడ్డు నిర్మాణం, మహేశ్వరం గేటు నుండి మహేశ్వరం వరకు రోడ్డు విస్తరణ పనులు, నాలుగు కోట్లతో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం, కోనేరు, మెట్ల బావి అభివృద్ధి అలాగే వ్యవసాయ మార్కెట్ నిర్మాణం, మండ లంలోని పాఠశాలలకు మౌలిక వసతులు ఏర్పాటు, ఓపెన్ జిమ్, అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు కోట్ల రూపాయలతో, ఇప్పటికైనా చూసి తెలుసుకోండి, అయినా కనబడకపోతే కంటి పరీక్షలు చేయించుకుని చూడండి అని సవాల్ విసిరారు, ఈ కార్యక్రమం లో, బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆం గోతు రాజు నాయక్, సర్పంచ్ నవీన్, పార్టీ సీనియర్ నాయకులు కర్రేళ్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, శంకరయ్య సర్పంచ్, ఉపసర్పంచ్ జూరల రమేష్, మోతిలాల్ నాయక్ , కటికల మహేం దర్, మిద్దింటి సిద్ధార్థ,వై శేఖర్, జై మహేష్ బాబు, ఏ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చేబర్తి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం

### సారథి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### చిన్నారులకు పలుకలు బలుపాలు పంపిణీ

గజ్వేల్ నియోజకవర్గం:24 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింహులు అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లోని మర్కుక్ మండలం చేబర్తి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా చిన్నారులకు అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహించారు, సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు, బలుపాలు,బిస్కెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింలు, గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల నిర్వహిస్తున్న చేబర్తి ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు,విద్య ద్వారానే అన్ని సాధ్యమవుతాయని, విద్యార్థినీ విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ,పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను




చక్కగా తీర్చిదిద్దడం మా బాధ్యత అని, పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం, దాతల సహకారం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, హై స్కూల్ హెచ్ఎం శంకర్ రెడ్డి,ఏ ఏ పి ఎస్ చైర్మన్ అఖిల,టీచర్ శ్రీధర్,కమలాకర్ రెడ్డి,ఉమారాణి, జ్యోతి,రాణి,విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బోరంచ పోచమ్మ తల్లిని దర్శించుకున్న యాఫీ అధ్యక్షులు విట్టల్ గౌడ్

ప్రజా కలం ప్రతినిధి జూన్ 24

సంగారెడ్డి జిల్లా మనూరు మండల పరిధిలోని బోరంచ ప్రసిద్ధిగాంచిన నల్ల పోచమ్మ ను దర్శించుకున్న జహీరాబాద్ జీవిత బీమా సంస్థ ఏజెంట్ల సంఘం లియాఫీ అధ్యక్షుడు విట్టల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రవీణ్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని సభ్యుడు జీవిత బీమా పాలసీ తీసుకోవాలని వర్షాలు బాగా పడి రైతులకు పంటలు బాగా పండాలని అమ్మవారితో మొక్కుకున్నట్లు వారు చెప్పారు ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి జయరాజ్ శ్రీనివాస్ కృష్ణ లాలప్ప రాజు వైజప్ప తదితరులు ఉన్నారు





# పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## జ్యోతి, శివ కుమార్ ల ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

బాలాపూర్, మహేశ్వరం, జూన్ 24,(ప్రజా కలం)

తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అల్మాస్‌గూడ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులు జ్యోతి, శివ కుమార్ ల తమ సొంత ఇంటిలో అడుగు పెడుతున్న సందర్భంగా ఏఐసీసీ – విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, కృష్ణ గౌడ్, రఘుపాల్ రెడ్డి గార్లతో కలిసి నూతన గృహాన్ని సందర్శించి, రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశ ప్రారంభోత్సవం చేశారు.?ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి , పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూసిన కుటుంబాలకు ఈ పథకం ద్వారా కల నెరవేరడం సంతోషకరమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, ప్రతి అర్హత కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# బాలాపూర్ గ్రామంలో జరిగే శ్రీశ్రీశ్రీ శీతలా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం విజయవంతం చేయాలి

## బాలాపూర్ బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు

బాలాపూర్,మహేశ్వరం, జూన్ 24, ( ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో బాలాపూర్ మండల కేంద్రం బాలాపూర్ గ్రామంలో జరిగే శ్రీశ్రీశ్రీ శీతలా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం విజయవంతం చేయాలని బాలాపూర్ బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ




పెద్దలు కోరారు. ఈనెల 25వ తేదీ నుండి జరగబోయే బొడ్రాయి నాబశిల ప్రతిష్ట లో భాగంగా ఈరోజు గ్రామ ప్రజల పెద్దలు ఆధ్వర్యంలో బొడ్రాయి సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ బాలాపూర్ గ్రామంలో బొడ్రాయి పండగను గ్రామంలోని అందరి సహాయ సహకారాలతో ఈ పండుగను జరుపుకోవడం మాకెంతో సంతోషమని అలాగే ఇప్పుడు బొడ్రాయి పున ప్రతిష్ట చేయడం మా అందరి అదృష్టంగా భావిస్తూ రేపటినుండి ఆదివారం వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ముందుకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఒలింపిక్ డే రన్ దోహదం చేస్తుంది

## : ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 24 (ప్రజా కలం):

ఒలింపిక్ డే రన్ అనేది కేవలం క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మైదానంలో నిర్వహించిన 40వ అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్ కార్యక్రమాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఒలింపిక్ టార్చ్ వెలిగించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడలను జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఒలింపిక్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని, క్రీడా రంగంలో మరింత మంది యువత రాణించాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ మైదానం నుంచి ఐబీ వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు హరికిషన్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ జగన్, సంయుక్త కార్యదర్శులు వెంకటేశం, జేశ్వంత్ గౌడ్, పీఈటీ సంఘం బాధ్యులు షర్ఫుద్దీన్, సుభాష్ గౌడ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.





# గ్రేటర్ హైదరాబాద్ 57వ డివిజన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు బోయపల్లి వెంకట్ రెడ్డి కృష్ణారెడ్డి మల్గారి శ్రీధర్ రెడ్డి రాముడి దిలీప్ రెడ్డి కేతావత్ లలిత

బాలాపూర్,మహేశ్వరం, జూన్ 24, ( ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 57వ డివిజన్, గతంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్‌లో మహిళల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు బోయపల్లి వెంకట్ రెడ్డి కృష్ణారెడ్డి మల్గారి శ్రీధర్ రెడ్డి రాముడి దిలీప్ రెడ్డి కేతావత్ లలిత నవారు ప్రభాకర్ రెడ్డి పర్వత్ రవికాంత్ రెడ్డి మహిళా ప్రతినిధులు పాల్గొని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబానికి చేరవేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి మరియు నిర్వాహకులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. బోయపల్లి గోవర్ధన్ రెడ్డి గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బిస్లరీలో భగ్గుమన్న కార్మిక ఉద్యమం..

## -యాజమాన్యానికి కార్మికుల హెచ్చరిక.. సమ్మె మరింత ఉధృతం..




పటాన్‌చెరు, జూన్ 24 (ప్రజా కలం) ప్రతినిధి

ఐడీఏ పాశమైలారంలోని బిస్లరీ పరిశ్రమలో కార్మికుల సమ్మె మరింత ఉధృతమైంది. అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు, బిస్లరీ కార్మిక సంఘం అధ్యక్షుడు అతిమేల మాణిక్ హెచ్చరించారు.సమ్మెలో భాగంగా ఇస్నాపూర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కార్మికులు వినతిపత్రం సమర్పించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ బిస్లరీ యాజమాన్యం కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. సమ్మెలో ఉన్న కార్మికులను బెదిరిస్తూ నిర్బంధ చర్యలకు పాల్పడుతోందన్నారు. గత 15 సంవత్సరాలుగా సంస్థ అభివృద్ధికి శ్రమించిన కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా తొలగింపులకు పాల్పడటం అన్యాయమన్నారు.

తొలగింపులు వెనక్కి తీసుకుని, కార్మిక సంఘాన్ని గుర్తించి, వేతన ఒప్పందం అమలు చేసే వరకు సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ యాజమాన్యాలు చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కార్మికుల తిరుగుబాట్లు తప్పవని హెచ్చరించారు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రాజు, కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి, నాయకులు నాగరాజు, ప్రవీణ్ గౌడ్, సతీష్ గౌడ్, కృష్ణకుమార్, అజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# వర్షం విలయం..ప్రజల మొర విన్న పరమేష్ యాదవ్..

## -భారీ వర్షానికి రామచంద్రపురం రహదారిపై నీరు.. ప్రజలకు అవస్థలు..
## -వెంకటలక్ష్మారెడ్డి సమాచారంతో పరమేష్ యాదవ్ స్థలంలో పర్యటన..
## -అధికారుల తక్షణ చర్యతో ఉదయమే పరిష్కారం..
## -ప్రజల హృదయపూర్వక ధన్యవాదాలు..



పటాన్‌చెరు, జూన్ 24 (ప్రజా కలం)ప్రతినిధి

పటాన్‌చెరు మండలం రామచంద్రపురం గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి కురిసిన అతివృష్టికి భారీగా వర్షపు నీరు చేరింది. రహదారిపై మోకాలి లోతు వరకు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు పాదచారులు రెండు చక్రాల వాహనదారులు సరుకు రవాణా వాహనాలు, అన్నీ కూడా ఆ నీటి మడుగులో చిక్కుకుపోయే పరిస్థితి నెలకొంది స్థానిక వ్యాపారులు, నిత్యం ఆ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు రహదారిపై నీరు చేరిన విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుడు వెంకటలక్ష్మారెడ్డి హెచ్‌పి బంక్ సిబ్బంది ప్రతినిధి పరమేష్ యాదవ్ దృష్టికి తక్షణమే తీసుకెళ్ళారు. ప్రజల నుండి సమస్య తెలుసుకున్న పరమేష్ యాదవ్ క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్వయంగా రంగంలోకి దిగారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటించి పరిస్థితిని కళ్ళారా చూశారు. రహదారిపై నిలిచిన నీటి వల్ల ప్రజలు పడుతున్న కష్టాలను సొంతంగా అర్థం చేసుకున్న ఆయన, ఇక ఒక్క నిమిషం కూడా వృధా చేయకుండా సంబంధిత అధికారులను వెంటనే సంప్రదించారు. పరమేష్ యాదవ్ అధికారులతో నేరుగా మాట్లాడి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా ఆ రాత్రే అప్రమత్తమైన అధికారులు మంగళవారం తెల్లవారుజామునే రంగంలోకి దిగారు నీటి పారుదలకు అవసరమైన ఏర్పాట్లు చేసి, రహదారిపై నిలిచిన నీటిని పూర్తిగా తొలగించారు ఉదయం వేళకే సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారమై రహదారి సాధారణ స్థితికి వచ్చింది. సమస్యను అంత వేగంగా పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వెంకటలక్ష్మారెడ్డి, హెచ్‌పి బంక్ సిబ్బంది, రామచంద్రపురం గ్రామ ప్రజలు, పరమేష్ యాదవ్ చూపిన స్పందన, చేసిన కృషికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మాట విని వెంటనే స్పందించే నాయకుడే నిజమైన నాయకుడు అని స్థానికులు పేర్కొన్నారు ప్రజా సమస్యలపై తక్షణ స్పందన చూపి పరిష్కరించే తీరు పరమేష్ యాదవ్‌కు ప్రజల మధ్య మంచి పేరు తెచ్చిపెడుతోంది. ఇలాంటి నాయకులు ఉన్నారంటేనే ప్రజలకు నమ్మకం కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు..



# పేదవాళ్ళ సొంతిటి కల ను నెరవేరుస్తున్న "ఇందిరమ్మ ఇంటి పథకం" - టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

## సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 29 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 24 (ప్రజా కలం):

రాష్ట్రం లో ప్రతీ పేదవాడి చిరకాల వాంచ అయిన సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నెరవేరుతోందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డి మున్సిపాలిటీ 29 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తే కడుపు నిండిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక పథకం ద్వారా లక్షల మంది లబ్ధిదారులు సొంతింటి కల ను నెరవేర్చుకున్నారన్నారు. ఇంకా ఇందిర్మమ ఇంటి పథకానికి దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, కౌన్సిలర్ సంగీతా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో మూడో విడత అడ్మిషన్లు ప్రారంభం -ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీలత

భుదాన్ పోచంపల్లి జూన్ 24 ( ప్రజా కలం )

భువనగిరి దేశముఖి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాల భువనగిరి దేశముఖి యందు 2026-27 విద్యా సంవత్సరానికి మూడో విడత (థర్డ్ ఫేస్) అడ్మిషన్ల ప్రక్రియ లో భాగంగా 2025-26 ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణులైన విద్యార్థినులు ఈ నెల 27, 29, 30 తేదీల్లో ఏదో ఒక రోజు నేరుగా అడ్మిషన్ ఎంపిక ప్రక్రియకు హాజరు కావచ్చు ని కళాశాల ప్రిన్సిపల్ డా. కే శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆ రోజుల్లో ఉదయం 6 గంటల వరకు కళాశాలను చేరుకోవాలి.ఎంపిక ప్రక్రియ అడ్మిషన్ల ఎంపికలో భాగంగా అభ్యర్థులకు క్రింది పరీక్షలు నిర్వహించబడతాయి. ఫిజికల్ టెస్ట్ ,మెడికల్ టెస్ట్,వ్రాతపరీక్ష,ఇంటర్వ్యూలు అభ్యర్థుల అర్హతలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసి, ఉత్తీర్ణత సాధించి ఉండాలి.అభ్యర్థి కనీస ఎత్తు 152 సెంటీమీటర్ల కంటే ఎక్కువ ఉండాలి.ఎలాంటి కంటి దోషములు,ఆనారోగ్య సమస్యలు ఉండరాదు.అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తారు. కాబట్టి అభ్యర్థులు అందుకు అనుకూలంగా ఉండేలా ట్రాక్ ప్యాంటు, టీ-షర్ట్, షూస్ ధరించి రావాలి. అలాగే తమతో పాటు అన్ని సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపల్ అన్నారు.





# కట్టమైసమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 24, (ప్రజా కలం)

అమ్మవారి కృపతో, ప్రజలందరికి ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యాలు కలగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అమ్మవారికి వేడుకున్నారు. మంగళవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లి దేవత విగ్రహం మరియు బొడ్రాయి, నాభిశిలా ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. అతిథులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై శ్రీశ్రీశ్రీ శీతలా బోడ్రాయి, నాభిశిలా, ప్రతిష్టి కార్యక్రమాలను తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశిస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు..



# ధాన్యం కుంభకోణంలో బీఆర్ఎస్ నేతల హస్తం ఉందా..?

**-చల్మెడ అనుచరుడి అల్లుడే ప్రధాన నిందితుడని కాంగ్రెస్ ఆరోపణ.**

**-విప్ ఆది శ్రీనివాస్‌పై దుష్ప్రచారం మానుకోవాలి.**

**-వేములవాడలో కాంగ్రెస్ నాయకుల మీడియా సమావేశం.**

వేములవాడ, జూన్ 24 ( ప్రజా కలం ప్రతినిధి ): రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెలుగుచూసిన రూ.91 లక్షల ధాన్యం కుంభకోణంలో బీఆర్ఎస్ నాయకుల ప్రమేయంపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై జరుగుతున్న ఆరోపణలను ఖండిస్తూ బుధవారం వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ధాన్యం కుంభకోణంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టారని, దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారని తెలిపారు. అయితే ఈ వ్యవహారాన్ని రాజకీయ రంగు పులుముతూ విప్ ఆది శ్రీనివాస్‌ను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 13 లారీల ధాన్యం అక్రమ రవాణా వ్యవహారంలో 10 లారీల విక్రయాలకు సంబంధించి



చేపూరి మధుకర్ అనే వ్యక్తి పేరు విచారణలో వెలుగుచూసిందని పేర్కొన్నారు. ఆయన రుద్రంగి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాడిశెట్టి ఆనందం అల్లుడని తెలిపారు. మధుకర్ ద్వారా ఐదు లారీల ధాన్యాన్ని సిద్ధిపేట ప్రాంతంలో, మరో ఐదు లారీలను ఆంధ్రప్రదేశ్‌లో విక్రయించినట్లు విచారణలో తేలిందని ఆరోపించారు. మాడిశెట్టి ఆనందం బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావుకు అత్యంత సన్నిహితుడని, ఈ నేపథ్యంలో కుంభకోణంపై బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో చల్మెడ పాత్ర ఏమైనా ఉందా అనే అనుమానాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్‌పై ఉందన్నారు. విప్ ఆది శ్రీనివాస్ ఎలాంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా పోలీసు, రెవెన్యూ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి విచారణ జరిపించారని పేర్కొన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం ముందు సమానమే అన్న విధానంతో ప్రభుత్వం వ్యవహరించిందని తెలిపారు. ప్రజలకు చేరువగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ఆది శ్రీనివాస్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకే ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలకు పాల్పడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి, కళికోట, సూరమ్మ చెరువు, మిడ్ మానేరు పరిసర ప్రాంతాల అభివృద్ధి తదితర కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో రైతుల అవసరాలకు అనుగుణంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అభివృద్ధి పనులను అడ్డుకునేందుకే కొందరు రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన సమాధానం ఇస్తారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూము మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ నారాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థుల చదువు, మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

**నారాయణరావుపేట జడ్పీహెచ్ఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి.**

సిద్దిపేట ప్రజాకలం జూన్ 24.

నారాయణరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు. సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యంతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన నిర్వహణపై ఆరా తీశారు. కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేయడంతో పాటు విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించిన సందర్భంగా పై అధికారుల అనుమతి లేకుండా ఉపాధ్యాయులు సెలవులు తీసుకోవద్దని సూచించారు. ఒలింపిక్ రన్ కార్యక్రమానికి వెళ్లిన వ్యాయామ ఉపాధ్యాయుడు టి.సతీశ్ మధ్యాహ్నం వరకు పాఠశాలకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఇతర పాఠశాలల నుంచి కార్యక్రమంలో పాల్గొని విధులకు హాజరుకాని వారిపైనా చర్యలు తీసుకోవాలని డీఈఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించిన కలెక్టర్, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. క్రమశిక్షణతో విద్యాబోధన నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**-నిర్మాణదారుల సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలి.**

**-జిల్లాలో 2,984 ఇళ్లు పూర్తి.**

**-అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సమీక్ష.**



రాజన్న సిరిసిల్ల, జూన్ 24 ( ప్రజా కలం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, ఇంటి నిర్మాణ పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.

బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి హౌసింగ్ పీడీ, డీఆర్డీఓ, మైనింగ్ శాఖ అధికారులతో కలిసి జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 7,367 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, వాటిలో 5,823 ఇళ్లకు ముగ్గు పోయగా, 5,054 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయికి, 4,406 ఇళ్లు గోడల దశకు, 4,091 ఇళ్లు స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని, 2,984 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. ముగ్గు పోసిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని, బేస్‌మెంట్ దశలో ఉన్న ఇళ్లను గోడల స్థాయికి, అక్కడి నుంచి స్లాబ్ దశకు, అనంతరం పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రతి ఎంపీడీఓ రోజువారీగా ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పర్యవేక్షించాలని, మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఇటుకలు, సిమెంట్ తదితర నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగులు, ఇతర కార్మికుల వివరాలను లబ్ధిదారులకు అందుబాటులో ఉంచి నిర్మాణాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. నిర్మాణాల పురోగతికి సంబంధించిన ఫొటోలను హౌసింగ్ ఏఈలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో విడతల వారీగా నిధులు జమ అవుతున్నాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక కొరత ఎక్కడా లేదని స్పష్టం చేసిన కలెక్టర్, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ బొడ్రాయి పండుగ సందర్భంగా 2 లక్షల రూపాయలను విరాళం అందజేసిన టిపిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి

బాలాపూర్, మహేశ్వరం,
జూన్ 24,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో బాలాపూర్ మండల కేంద్రం బాలాపూర్ లోని శీతలా బొడ్రాయి ( నాభి శిల) ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా 2 లక్షల 16 వేల రూపాయల విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి బాలాపూర్ బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు అయిన కళ్లెం ఎల్లారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, గుండోజు రఘునందన చారి గారు, సమరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు అందజేశారు.



## అర్హులైన వారందరిని ఓటరు జాబితాలో నమోదు చేస్తాం..

# అనర్హులను తొలగిస్తాం..

**రాయపోల్ తహశీల్దార్ కృష్ణమోహన్.**



సిద్దిపేట ప్రజాకలం జూన్ 24.

జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు రాయపోల్ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఎల్ఓల ఆధ్వర్యంలో ఇంటింటి ఓటర్ల సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కృష్ణమోహన్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సమగ్ర సర్వే ముఖ్య ఉద్దేశ్యం అర్హులైన వారందరినీ ఓటరు జాబితాలో చేర్చడం, అనర్హులను తొలగించడం అని చెప్పారు.

ఓటరు జాబితాలో మరణించినవారు, డూప్లికేట్ ఓటర్లు, గ్రామం నుంచి శాశ్వతంగా వలస వెళ్లినవారు, గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి తొలగిస్తామని పేర్కొన్నారు. జూలై 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉండకూడదని, అలాంటి సందర్భాల్లో ప్రజా ప్రాతినిధ్య చట్టం--1950 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. బీఎల్ఓలకు సహాయకులుగా బూత్ లెవెల్ ఏజెంట్లు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఇప్పటికే ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసుకున్న వారు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి కలర్ పాస్‌పోర్ట్ ఫోటో అతికించి సంతకం చేసి ఇవ్వడం సరిపోతుందని తెలిపారు. మ్యాపింగ్ చేయించుకోని వారు సంబంధిత ధ్రువపత్రాలను తప్పనిసరిగా జత చేయాలన్నారు. జూలై 24లోపు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించిన వారికే ఓటరు జాబితాలో పేరు నమోదు అవుతుందని, ఫారాలు సమర్పించని వారి పేర్లు నమోదు కావని స్పష్టం చేశారు. జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామని, అందులో పేరు రానివారు ఆగస్టు 1 నుంచి 30 వరకు ఫారం-6 ద్వారా మీ సేవ, ఆన్‌లైన్ లేదా ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 1, 2026న ప్రచురించనున్నట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ ఫారాలను జాగ్రత్తగా చదివి తప్పులు లేకుండా నింపాలని, లేకపోతే దరఖాస్తు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఓటర్ మ్యాపింగ్, ఎస్ఐఆర్ ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉంటే తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు. గ్రామాల్లోని ప్రతి ఓటరు బీఎల్ఓలకు సహకరించి సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సిపిఐ రాజకీయశిక్షణ తరగతులను

# విజయవంతం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

శంషాబాద్, జూన్ 24, (ప్రజా కలం)

భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా వికారాబాద్ జిల్లా సిపిఐ పార్టీ నాయకులకు కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 25 26 తేదీలలో శంషాబాద్ లోని ఎలైట్ హోటల్లో నిర్వహిస్తున్నామని పాలమాకుల జంగయ్య తెలిపారు. బుధవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన తెలిపారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండో ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయకుండా ఓట్లేసిన ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. సర్ తీసుకొచ్చి ప్రాథమిక ఓటు హక్కును కాలరాసే కుట్ర చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బిజెపి పార్టీ ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని ఈవీఎం ట్యాంపరింగ్ చేసి గెలుస్తున్నాదని ఆయన విమర్శించారు. బిజెపి కి గాని నా మోడీ ప్రభుత్వానికి గాని దమ్ము ధైర్యం ఉంటే బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓట్లు వేసి గెలవాలని ఆయన అన్నారు. సిపిఐ పార్టీ ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఓటు వినియోగదారులకు అందరికీ సాధారణ ప్రజలకు సిపిఐ అండగా ఉంటుందని ఆయన తెలిపారు జూన్ 25 26 తేదీలలో జరిగే సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని



ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి పాల్గొన్నారు.

# పోలీసు ప్రతిభకు డ్యూటీ మీట్ వేదిక

**- జిల్లా స్థాయి 3వ పోలీస్ డ్యూటీ మీట్--2026 ప్రారంభం.**

రాజన్న సిరిసిల్ల, జూన్ 24 ( ప్రజా కలం ప్రతినిధి): పోలీసు అధికారులు, సిబ్బంది విధుల్లో మరింత సమర్థవంతంగా రాణించాలంటే వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి 3వ



పోలీస్ డ్యూటీ మీట్--2026ను అదనపు ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణ వంటి అంశాల్లో పోలీసు సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక దర్యాప్తు పద్ధతులు, ఫోరెన్సిక్ సాంకేతికతలు,నేర పరిశోధనలో అనుసరించాల్సిన ఉత్తమ విధానాలపై అవగాహన పెంపొందించేందుకు డ్యూటీ మీట్ ఉత్తమ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ప్రతి అధికారి, సిబ్బంది చట్టాలపై సంపూర్ణ అవగాహనతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. శాస్త్రీయ ఆధారాలతో నేరస్థులను న్యాయస్థానంలో దోషులుగా నిరూపించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత అవసరమన్నారు. డ్యూటీ మీట్ ద్వారా అధికారులు, సిబ్బంది తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు వినూత్న ఆలోచనలను పరస్పరం మార్పిడి చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ మీట్‌లో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్స్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్స్, యాంటీ–సబోటేజ్ చెకింగ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని, జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో విజేతలకు విశేష గుర్తింపు దక్కుతుందని తెలిపారు. రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల పోలీసు అధికారుల మధ్య సమన్వయం, వృత్తిపరమైన అనుభవాల మార్పిడి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు రవి, నాగేశ్వరరావు, రవీందర్, వెంకటేష్, ఆర్‌ఐ సురేష్, ఎస్‌ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యారంగానికి పెద్దపీట

## వేములవాడలో ఆల్ఫోర్స్ నూతన పాఠశాల ప్రారంభం

**- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగంలో సమూల మార్పులు.**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

వేములవాడ, జూన్ 24 ( ప్రజా కలంప్రతినిధి ) : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సమూల మార్పుల దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పాఠశాలను బుధవారం ఆయన చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు 'అమ్మ ఆదర్శ పాఠశాలలు' కార్యక్రమం ద్వారా కనీస మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్, పరిశుభ్రత వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ చేపట్టి ప్రభుత్వ విద్యను మరింత




బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. విద్యార్థుల ఆహారం, వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభు త్వ లక్ష్యమన్నారు. వేములవాడ నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. ఏటీసీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, హైదరాబాద్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ వ్యవస్థను తీసుకువచ్చి విద్యార్థులను పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వేములవాడలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్న విప్, ప్రైవేట్ విద్యాసంస్థలు సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆధునిక జ్ఞానం కలగలిపిన విద్య అందించాలని, ఉపాధ్యాయులు వారి ప్రతిభను గుర్తించి లక్ష్యసాధనకు మార్గనిర్దేశనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూము మధు,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, స్థానిక కౌన్సిలర్ ఎల శ్రీనివాస్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీవో 81 అమలు చేయాలి

- వీఆర్ఏ వారసుల నిరసన..
- వీఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలి..
- ఉద్యోగ భద్రత లేక వీఆర్ఏ గణేష్ మృతి
- ప్రభుత్వం స్పందించాలని డిమాండ్..
- గణేష్ భార్యకు ఉద్యోగం
- కుటుంబానికి ఆర్థిక సాయం ఇవ్వాలి..
- వీఆర్ఏ వారసుల సంఘం నాయకులు..



గజ్వేల్:24 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.81 ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏ వారసుల సంఘం నిరసనకు దిగింది. జీవో అమలులోకి వచ్చి మూడేళ్లు గడిచినా 3,797 మంది వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేదని ఆరోపిస్తూ ఐఓసీ సమీకృత కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ వీఆర్ఏ వారసుల సంఘం ప్రతినిధులు ఐఓసీ సమీకృత కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయంలోని డీఏవోకు వినతిపత్రం అందజేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని వీఆర్ఏ వారసులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వీఆర్ఏ వారసుల సంఘం నాయకులు మాట్లాడుతూ జీవో నెం.81 అమలులో భాగంగా అర్హులైన వారసులకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆరోగ్యం క్షీణించి జాలిగామ గ్రామానికి చెందిన వీఆర్ఏ వారసుడు కోరమైన గణేష్ (27) మృతి చెందినట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు. గణేష్ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని అన్నారు. మృతి చెందిన గణేష్ కుటుంబాన్ని పరామర్శించి సంఘం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. గణేష్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,శ్రీనివాస్, బిక్షపతి,కృష్ణ,సుందర్, పెంటయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# దమ్మున్న ప్రజానాయకుడు మైనంపల్లి నోరు జారితే ఖబర్దార్

## కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి కిరణ్



మల్కాజిగిరి,జూన్,24(ప్రజా కలం ప్రతినిధి)

దమ్మున్న,సమర్థవంత నాయకుడనే గతంలో బిఆర్ఎస్ పార్టీ మైనంపల్లి హనుమంతరావును నగర అధ్యక్షునిగా చేయడంమే కాకుండా ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చారని నగరంలో జిహెచ్ఎంసి ఎన్నికల్లో 99 సీట్లు గెలిపించిన మైనంపల్లి ఇప్పుడు ఎట్లా రౌడీ అవుతాడు మీ రాజకీయాల కోసం చిల్లర మాటలు మాట్లాడడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టు క్రాంతి కిరణ్ అన్నారు.

బుధవారం ఆనంద్ బాగ్ లోని మైనంపల్లి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం మైనంపల్లి హనుమంతరావు సెక్రటేరియట్ నిర్మాణంలో, దళిత బంధు అందించడంలో,ఈ రేస్ వంటి కార్యక్రమాలలో జరిగిన అక్రమాల గురించి మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులు క్రిశాంక్, ఎమ్మెల్యే వివేకానంద లు సిగ్గు లేకుండా మాట్లాడడం సరికాదని మైనంపల్లి హనుమంతరావు వద్ద వారి అవసరాల కోసం వారి పదవుల కోసం పాకులాడిన నాయకులు మైనంపల్లి పై మాట్లాడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. వందల కోట్ల రూపాయలు గత ప్రభుత్వంలో నియోజకవర్గం కోసం తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ప్రజల నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అని చెప్పారు.

దశాబ్ద కాలంగా కార్యకర్తలకు ఇది చేస్తాం ఇది చేస్తామని ఉద్యమకారులను మోసపూరిత మాటలు చెప్పి వాళ్ళ జీవితాలను ఆగం చేసి ఇప్పుడు మేము అండగా ఉంటాం, కడుపులో పెట్టుకుంటాం ఆదుకుంటామని పార్టీ ఆగమయ్యే సమయంలో తీయటి మాటలు చెప్పి పబ్బం గడుపుకునే కేటీఆర్ మీ మాటలు ఎవడు నమ్మడు అన్నారు. మైనంపల్లి హనుమంతరావు పై మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఉద్యమ సమయము నుంచి ఉద్యమంలో ఉండి ప్రతి అంశాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి కొట్లాడిన వ్యక్తులుగా చెబుతున్నాం ఖబర్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార్థసారథి,సంతోష్,జి ఎన్ వి సతీష్ కుమార్, శ్రీకాంత్,ప్రవీణ్,అరుణ్, సయ్యద్ మబ్బు, నవీన్,రాజు,సుబ్బరాజు, శ్రీనివాస్, షేక్ అన్వర్, మహమ్మద్ హుమ్మర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్‌గూడలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్,బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

బడంగ్ పేట్,మహేశ్వరం జూన్ 24,(ప్రజా కలం)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిరా మహిళా శక్తి" కార్యక్రమం కింద అల్మాస్‌గూడలోని రాజీవ్ గృహకల్పలో ఈరోజు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, గడ్డన్నారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, బోయపల్లి వెంకటరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు



చేపడతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉప్లూర్ విద్యార్థులు లక్ష్యాల వైపు పయనించాలి

**: కమ్మర్‌పల్లి ఎస్సై సిహెచ్. సతీష్**

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 24:
అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని ఉప్లూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాఉ)లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కమ్మర్‌పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్సై) సిహెచ్. సతీష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల (డ్రగ్స్) అలవాటు యువత భవిష్యత్తును చీకట్లోకి నెడుతుందని హెచ్చరించారు. విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో తమ లక్ష్యాల వైపు పయనించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. సమాజంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నిర్మించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఉపాధ్యాయ బృందం మరియు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ చౌదరిగూడలో ఏర్పాటు పట్ల ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్

శంషాబాద్, జూన్ 24, (ప్రజా కలం)



శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామంలో 200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది రావడానికి కారకులైన ఎంతగానో కృషి చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా తాళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే భూమి పూజ చేసి పనులు వేగవంతం చేస్తామని చెప్పడం జరిగిందన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ రావడం చౌదరిగూడలో రావడంతో మా గ్రామం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మా గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం చేసినందుకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రమేష్ అనే పేద విద్యార్థి ఎంబిబిఎస్ చదవాలనే కోరికని నెరవేర్చిన ఎస్ పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)దాదాపుగా 5లక్షల రూపాయల ఖర్చుతో పేద



విద్యార్థి రమేష్ ది నిరుపేద కుటుంబం ఇతను చదువులో బాగా రాణిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం అని తెలిసింది. దీంతో అతను ఎంబిబిఎస్ చదవాలన ఆశను వదులుకునే ప్రయత్నంలో ఎస్పీఆర్ ట్రస్ట్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి విషయం తెలుసుకొని రమేష్ ను ట్రస్ట్ ద్వారా దత్తత తీసుకున్నాడు. ఐదు సంవత్సరాల పాటు సొంత ఖర్చులతో చదివించడంతో ప్రస్తుతం అతను ఎంబిబిఎస్ పూర్తిచేసి బుధవారం పున్నారెడ్డి ఆశీర్వాదం తీస్తున్నారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ... చదువుకునే పేద విద్యార్థికి తన వంతు సహాయంగా ప్రతి నెలలో వచ్చే వేతనంలో కొంత అందిస్తానని తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం నుండి బీరప్ప మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి రూ.1 కోటి నిధులు మంజూరు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం నుండి బీరప్ప మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి రూ.1కోటి నిధులు, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సహకారంతో మంజూరు కావడం పట్ల, బుధవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కుర్మ సంఘం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కుర్మ సంఘ అధ్యక్షులు బట్ట బాలకృష్ణ, సూరారం విలేజ్ చైర్మన్ బట్ట నర్సింహా, ఆలయ అధ్యక్షులు బాలయ్య, పెంటయ్య, సెల్వియోజి సత్తయ్య, చిన్న సత్తయ్య, బాలరాజ్, కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



### భారతదేశపు అతిపెద్ద యానిమేషన్ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమంతో

# చరిత్ర సృష్టించిన 'మహాప్రభు జగన్నాథ్'






హైదరాబాద్, జూన్ 24 (ప్రజాకలం) :
అచంచలమైన భక్తి, అత్యాధునిక సినిమా కళల అద్భుత మేళవింపుతో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ 'మహాప్రభు జగన్నాథ్' అధికారిక ట్రైలర్‌ను పూజ్య శ్రీ ఇంద్రేష్ ఉపాధ్యాయ మహారాజ్ జీ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఒడిశాలోని కటక్‌లో ఆయన నిర్వహిస్తున్న శ్రీమద్ భాగవత కథ సందర్భంగా ఈ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ట్రైలర్‌ను 10,000 మందికి పైగా భక్తుల ముందు ప్రదర్శించారు. భారతదేశంలో ఇప్పటివరకు ఓ యానిమేషన్ చిత్ర ట్రైలర్ ఆవిష్కరణను ఇంతమంది సమక్షంలో చేయటం ఇదే తొలిసారి. జగన్నాథునిపై రూపొందించిన మొట్టమొదటి పాన్-ఇండియా యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్‌గా 'మహాప్రభు జగన్నాథ్', ప్రాచీన వారసత్వాన్ని పిల్లలకు ఆసక్తికరంగా, సులభంగా అర్థమయ్యేలా చేయడానికి ప్రపంచ స్థాయి యానిమేషన్‌ను ఉపయోగించుకుంది. నిర్మాత మరియు ఏలే యానిమేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు దుర్గా ప్రసాద్ దలై మాట్లాడుతూ "మా ట్రైలర్ చూస్తున్నంత సేపూ పదివేల హృదయాలు భక్తితో స్పందించడాన్ని చూడటం మాటల్లో వర్ణించలేని అనుభవం కలిగించింది. భారతీయ వారసత్వాన్ని ప్రపంచ స్థాయి యానిమేషన్ తో మిళితం చేసినప్పుడు అది కుటుంబంలోని చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరినీ ఎంతగానో కదిలిస్తుందని ఈ అద్భుతమైన స్పందన నిరూపిస్తుంది. మన మూలాలను రాబోయే తరానికి సజీవంగా అందించడానికే మేము ఈ చిత్రాన్ని రూపొందించాము" అని అన్నారు. పోగో ఛానల్ టీవీ సిరీస్ 'జై జగన్నాథ్' సాధించిన అఖండ విజయం స్ఫూర్తితో, ఈ ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రంను ఎలె యానిమేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై దుర్గా ప్రసాద్ దలై నిర్మించారు. ఈ చిత్రానికి దర్శకుడు శ్రీపద్ వార్ఖేడ్కర్. స్క్రీన్‌ప్లే, సంభాషణలను పల్లవి శర్మ అందించగా, ఒక దైవిక స్పర్శను జోడిస్తూ అవిరల్ కుమార్ సంగీతాన్ని అందించారు. దేశవ్యాప్తంగా 'మహాప్రభు జగన్నాథ్' చిత్రం హిందీ, ఒడియా మరియు తెలుగు భాషలలో జూలై 10న సినిమా హాళ్లలో విడుదల కానుంది. మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి: శివ చిట్ల 91 9849282502




# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

**-బీఎల్ఏలకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి.**

**-ఎన్యూమరేషన్ ఫారాలతో పాటు తాజా ఫొటో అందజేయాలి. -జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

రాజన్న సిరిసిల్ల, జూన్ 24 ( ప్రజా కలం ప్రతినిధి): జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎన్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ నెల 25 నుంచి ఎన్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కానుందని, జిల్లాలో 549 పోలింగ్ కేంద్రాలు, 55 మంది బీఎల్ఓ సూపర్‌వైజర్లు, 549 మంది బీఎల్‌ఓలు విధులు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో



మొత్తం 4,75,694 మంది ఓటర్లు ఉండగా, వారిలో 4,04,414 మంది మ్యాపింగ్ పూర్తయిందని, మిగిలిన వారి మ్యాపింగ్ కొనసాగుతోందని చెప్పారు.జూన్ 25 నుంచి జూలై 30 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. ఓటర్లు పూర్తి వివరాలతో ఫారాలను నింపి, తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో కలిసి జూలై 31లోగా బీఎల్ఓలకు అందజేసి రసీదు తీసుకోవాలని సూచించారు.

ఫారాలతో పాటు గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదని, కేవలం వివరాలు మాత్రమే అందించాలని చెప్పారు. జూలై 31న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురిస్తామని, అనంతరం అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లను ఆగస్టు 30 వరకు స్వీకరిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 28 నాటికి అన్ని అభ్యంతరాలను పరిష్కరించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని వెల్లడించారు.అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని, రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఓటు కలిగి ఉండడం నేరమని స్పష్టం చేశారు.ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. ఇంటింటి సర్వే సమయంలో బీఎల్ఓలకు సహకరించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

మరణించిన ఓటర్ల, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈసమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్‌బాబు, కేఎస్‌బీ కుమారి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులకే రాజన్న కోడెలు..

# అక్రమాలకు చెక్

**-పారదర్శకంగా 120 జతల కోడెల పంపిణీ.**

**-పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు : విప్ ఆది శ్రీనివాస్.**

**-హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్.**



వేములవాడ, జూన్ 24 ( ప్రజా కలం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పూర్తిస్థాయి పారదర్శకతతో పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలలో బుధవారం 120 జతల కోడెల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు కోడెలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా వేములవాడలో రాజన్నకు కోడె కట్టే విశిష్ట సంప్రదాయం కొనసాగుతోందన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా స్వామివారికి సమర్పించే కోడెలను రైతుల సంక్షేమం కోసం వినియోగిస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తిప్పాపూర్ గోశాల ద్వారా రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలపై దేవాదాయ, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తారని పేర్కొన్నారు. కోడెలను పక్కదారి పట్టించడం, ఇతర అవసరాలకు వినియోగించడం వంటి చర్యలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మర్రిపల్లిలో 40 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలతో గోశాల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. సన్న, చిన్నకారు రైతులకు ప్రాధాన్యతనిస్తూ కోడెల పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల అర్హ రైతులకు కూడా త్వరలో పంపిణీ విస్తరించనున్నట్లు చెప్పారు. రైతులు కోడెలను సంరక్షించి వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న రైతుల అర్హతలను పశుసంవర్ధక, ఆలయ, వ్యవసాయ శాఖల కమిటీ పరిశీలించి కోడెలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులు వీటిని రాజన్న ప్రసాదంగా భావించి వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె.ఎస్.బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లోకేష్ స్థానిక కౌన్సిలర్ ఎల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణ సక్రమంగా జరగాలి

## -తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి జూన్ 24 ( ప్రజా కలం )

ఓటర్ల జాబితా సవరణ సక్రమంగా నిర్వహించాలని జలాల్పూర్ గ్రామంలో స్వామి రామానంద తీర్థ సంస్థలో నిర్వహించిన ఓటర్ల జాబితా కార్యక్రమంలో పోచంపల్లి మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బుధవారం పోచంపల్లి మండలం జలాల్పూర్ గ్రామంలో ఉన్న స్వామి రామానంద తీర్థ సంస్థలో నిర్వహించిన ఓటర్ల జాబితాలో బిఎల్వో లకు, సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్వేకు సంబంధించిన కిట్లు, ఫారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా అర్హులందరిని ఓటర్ల జాబితాలో చేర్చాలని అన్నారు. బూత్ పరిధిలో ఉన్న అర్హులైన ఓటర్ల దగ్గరికి వెళ్లి ఓటర్లకి సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ కడారి నర్సిరెడ్డి, అసెంబ్లీ మాస్టర్ ట్రైనర్ మియ్యాల బిక్షమయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సుధాకర్ రావు, సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, భారత లవ కుమార్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, చిలివేరు బాల నరసింహ, కుడికాల బలరాం, గోదల ప్రభాకర్ గౌడ్, మేకల చొక్కా రెడ్డి, జల్ది నరసింహ, ముప్పిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 2న టీ ఆర్ ఎస్ భూ పోరాటం, అమరవీరుల కు న్యాయం చేయాలని డిమాండ్



హైదరాబాద్, జూన్ 24 ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాల సాధన కోసం జూలై 2వ తేదీన ఉప్పల్ భగాయత్‌లో భూపోరాటాన్ని తలపెట్టినట్లు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితస్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, ప్రజలు, మేధావులు కదిలివచ్చి ఈ పోరాటమును విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బుధవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎంఎస్ మక్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆమె,అంతకు ముందు రాజ్ భవన్ రైల్వే గేట్ నుండి జెండా గద్దె వరకు పాదయాత్ర నిర్వహించి స్థానిక బస్తీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ప్రతి ఉద్యమకారుడికి ఇండ్ల స్థలాలు సాధించడమే ధ్యేయంగా తాము ఈ పోరాటానికి శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు.ఇదే సమయంలో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తమ పార్టీ సత్తా చాటుతుందని, ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకుం టామని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ సిద్ధించి 12 ఏళ్లు దాటుతున్నా ఎంఎస్ మక్తా వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వకపోవడం, డ్రెయినేజీ, తాగునీటి సమస్యలతో ప్రజలు అల్లాడుతుండటం ఆవేదనకరమని, సాంప్రదాయ పార్టీల వలె కాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె పార్టీ శ్రేణులకు సూచించారు.

స్థానికత పై లేగర్ గా పోరు...

మరోవైపు తెలంగాణ స్థానికత అంశంపై మళ్లీ కుట్రలు మొదలయ్యాయని కవిత తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒకటి నుండి ఏడో తరగతి వరకు ఇక్కడ చదివిన వారినే స్థానికులుగా గుర్తించాలన్న నిబంధనకు విరుద్ధంగా, ప్రొఫెషనల్ కోర్సులు ఇక్కడ చదివిన వారిని కూడా స్థానికులుగా పరిగణించవచ్చంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణ బిడ్డలను తీవ్రంగా కలచివేసిందన్నారు.ఈ తీర్పుపై తాము లీగల్ ఫైట్ చేస్తామని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా ప్రకటించినప్పుడు యావత్ తెలంగాణ భగ్గుమందని, రాష్ట్ర విభజన వేళ హైదరాబాద్‌ను కామన్ క్యాపిటల్ చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడు కూడా కొట్లాడి ఆ ప్రయత్నాలను విరమింప జేశామని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో స్థానికత అంశంపై న్యాయపోరాటం చేస్తామని, తెలంగాణ ప్రజల హక్కుల రక్షణ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

## ప్రభుత్వ భూమిలో మైసా కన్స్ట్రక్షన్ కోసం

# అక్రమ రహదారి?

## - విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి:ఆకుల సతీష్





ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) పేట్ బషీర్‌బాద్ పరిధిలోని సర్వే నంబర్ 23లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని మైసా కన్స్ట్రక్షన్ ప్రాజెక్టుకు అప్రోచ్ రోడ్డుగా వినియోగిస్తున్నారనే అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి పేట్ బషీర్‌బాద్ సర్వే నంబర్ 23లో సుమారు 5.25 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఇందులో ఒక ఎకరా ప్రభుత్వ పాఠశాల కోసం, మరో భాగం పేదల అవసరాల కోసం, సుమారు రెండు ఎకరాలు ట్రాఫిక్ డీసీపీ జోనల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్మాణం కోసం (No.LC3/2550/2007) కేటాయించబడినట్లు పేర్కొన్నారు. ఈభూమికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్లు 12, 24లో మైసా కన్స్ట్రక్షన్ (మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి భాగస్వామ్య సంస్థ అని ఆరోపిస్తూ) భారీ నిర్మాణ పనులు చేపట్టిందని, సరైన 60 అడుగుల అప్రోచ్ రోడ్ లేకపోయినా జీహెచ్ఎంసీ అనుమతులు (No. 1/C25/03336/2020) మంజూరు చేసినట్లు ఆరోపించారు. 2021లో హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ రోడ్డు (560, 561, 562) పేరుతో GO No.117/2021 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారని, అనంతరం ప్రభుత్వ భూమిలో నిర్మించిన ట్రాఫిక్ డీసీపీ కార్యాలయం 25-06-2023న కూల్చివేయబడిందని పేర్కొన్నారు. దీనిపై అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పాత్రపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సంబంధిత నిర్మాణానికి సరైన అప్రోచ్ రోడ్ లేకపోవడంతో హైకోర్టులో WP No.17205/2024 పెండింగ్‌లో ఉండగా, కలెక్టర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల పూర్తి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూమిలో తారు రోడ్డు నిర్మించారనే ఆరోపణలు చేశారు. మైసా కన్స్ట్రక్షన్ ప్రాజెక్టు వద్ద సుమారు 1200 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగిందని గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇటీవల ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు, సంబంధిత ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షించాలని హైడ్రా కమిషనర్ కార్యాలయం నుంచి LR No. B/152/2026, Dt: 02-03-2026 ద్వారా లేఖ పంపినట్లు తెలిపారు.

ఈనేపథ్యంలో ప్రభుత్వ భూమిలో నిర్మించిన రహదారిపై విచారణ జరపాలి. ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే పార్క్ లేదా ట్రాఫిక్ డీసీపీ కార్యాలయానికి కేటాయించాలని కోరారు. మైసా కన్స్ట్రక్షన్‌కు ఇచ్చిన అనుమతులపై సమీక్ష చేయాలని, గతంలో తీసుకున్న పరిపాలనా నిర్ణయాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరామ్, ఎల్లస్వామి, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి హనుమాన్ ఆలయ కమిటి చైర్మెన్ గిరి

# ఈసారైనా దళితులకు దక్కేనా..?



మేడిపల్లి జూన్ 24

(ప్రజాకలం న్యూస్)

మేడిపల్లి హానుమాన్ దేవాలయం 2017 లో ఎండోమెంట్ లో కలిసింది.2017లో మొదటిసారి బీసీ సామాజిక వర్గానికి ఆలయ కమిటీ చైర్మెన్ పదవి దక్కింది.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రెండు దఫాలుగా ఓసి సామాజిక వర్గానికి దక్కింది.ఈసారైనా దళితులకు హనుమాన్ ఆలయ కమిటి చైర్మెన్ గిరి దక్కుతుందా...?అనే చర్చ మేడిపల్లిలో జోరుగా జరుగుతుంది.ఏ పదిమంది గుమిగూడినా అంతర్గతంగా ఇదే చర్చించుకుంటున్నారు.ఈసారి కూడా ఓసి,బిసి సామాజిక వర్గాలకేనా...? లేదా దళితులకా...? దళితుల ఆశ నెరవేరుతుందా లేదా వేచి చూడాలి.

# ఇస్నాపూర్‌లో అక్రమ నిర్మాణాల మహాజోరు..

- -నోటీసులేనా.?..చర్యలేవీ.?..
- -అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట ఎప్పుడు.?..
- -ఫిర్యాదులు గుప్పెడు..కానీ ఫలితం శూన్యం.!..
- -ఇస్నాపూర్‌లో అధికారుల తీరుపై ప్రశ్నల వర్షం.!..







పటాన్‌చెరు, జూన్ 24 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కేవలం నోటీసులు జారీ చేయడానికే పరిమితమవుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు కొనసాగుతున్నా, వాటిని నిలిపివేయడంలో లేదా కూల్చివేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల అనేక ప్రాంతాల్లో అనుమతులు లేకుండా లేదా మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు అందినప్పటికీ అధికారులు నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా అదే నిర్మాణాలు యథావిధిగా కొనసాగుతుండటంపై ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారు. అక్రమ నిర్మాణాల వల్ల భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు, పార్కింగ్ కొరతతో పాటు ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు పాటించే వారిపై ఒకలా, ఉల్లంఘించే వారిపై మరోలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

మున్సిపాలిటీ అధికారులు కేవలం నోటీసులు జారీ చేయడమే కాకుండా, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయడంలో అధికారులు ఎందుకు విఫలమవుతున్నారనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. కొందరు నిర్మాణదారులకు రాజకీయ లేదా ఇతర ప్రభావశీలుల అండదండలు ఉన్నాయా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం నోటీసులకే పరిమితమైన చర్యలు ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు..

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# కారు పార్టీకి కరీంనగర్ కంచు కోట-కేటీఆర్

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గులాబీ సునామీ తప్పదని ధీమా



హైదరాబాద్, జూన్ 24 ప్రజాకలం ప్రతినిధి

కరీంనగర్ జిల్లా భారత రాష్ట్ర సమితికి కంచుకోట అని, రాబోయే రోజుల్లో అక్కడ కారు గుర్తు సునామీ సృష్టించడం ఖాయమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జిల్లాలోని అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో కేటీఆర్ సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ క్షేత్రస్థాయి బలోపేతం,నేటి రాజకీయాల పై నేతలకు దిశానిర్దేశం చేశారు.

కాంగ్రెస్ పాలన పై విసుగు,కారు వైపు ప్రజల చూపు

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు హామీలు, మోసాల వల్లే దురదృష్టవశాత్తు కొన్ని స్థానాలను కోల్పోవాల్సి వచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాల విఫల పరిపాలనను చూసిన తర్వాత ప్రజలు విసిగిపోయారని, తిరిగి బీఆర్ఎస్ వైపు, కేసీఆర్ నాయకత్వం వైపు చూస్తున్నారని తెలిపారు. పార్టీ అంతర్గత సర్వేల్లోనూ కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు తేలిందని ఆయన వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ సభ్యత్వ నమోదు, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్న కేటీఆర్..అధికారం ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు.ఇకపై కేవలం గ్రామస్థాయిలోనే కాకుండా, బూత్ ల వారీగా ప్రత్యేక కార్యాచరణతో కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

సింగరేణి పై కాంగ్రెస్ బీజేపీ కుట్రలు

కరీంనగర్ జిల్లాకు జీవనాడి అయిన సింగరేణి సంస్థపై అటు బీజేపీ,ఇటు కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రలను, అవినీతిని కార్మికులు, ప్రజల ముందు ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిఫలాలను ప్రజలకు నిరంతరం గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్న ఆయన.. కరువు వచ్చినప్పుడే కాళేశ్వరం విలువ తెలుస్తుందని తాము గతంలో చెప్పిన మాటలు ఇప్పుడు అక్షరాలా నిజమవుతున్నాయన్నారు. వర్షాలు పడకపోయినా కాళేశ్వరం ప్రాజెక్టులో పుష్కలంగా నీరున్నా..దాన్ని ఎత్తిపోసి రైతన్నల నారుమడులకు అందించాలన్న కనీస సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేకపోవడం,వారి రైతు వ్యతిరేక విధానానికి అద్దం పడుతోందని మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దోచుకుంటున్నారని, వారి స్థానిక అరాచకాలను, అవినీతిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. కాలంతో పాటు మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ,సామాజిక మాధ్యమాలను ఉపయోగించి ప్రజల మనసులను గెలుచుకోవాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యం.

## టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.

-సెక్యులర్ ఓట్లను తొలగించడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను అడ్డుకోండి.

కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు జగ్గారెడ్డి పిలుపు.




సంగారెడ్డి ప్రతినిధి జూన్ 24(ప్రజా కలం):

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం అని టీపిసిసి పార్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని 282 మంది బి.ఎల్.ఏలు, ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేసిన జగ్గారెడ్డి ఎమర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసి "సర్" ప్రక్రియపై చర్చించారు. ఈనెల 25 నుండి జరిగే ఓటర్ల సవరణపై అందరూ అప్రమత్తంగా ఉండాలి.. ఓటర్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మీదే అని కార్యకర్తలకు సూచించారు. మళ్ళీ జూలై 6వ తేదీన ఈ విషయంపై లోతుగా చర్చిద్దాం రండి అని అన్నారు. సర్" ప్రక్రియ ముగిసేవరకు 4 సార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకుందాం అని అన్నారు. ప్రతీ మీటింగులోనూ బి.ఎల్. ఏ లు, ఇంచార్జ్ లు, గెలిచిన, ఓడిన సర్పంచ్ లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు పాల్గొనాల్సిందే సూచించారు. 282 మంది బిఎల్ఏ లు, ఇంచార్జ్ లు ఫుల్ టైం కేటాయించాలని కోరారు. మీకు ఇచ్చిన కార్డులు జాగ్రత్తగా కాపాడుకోండి. మీకు తగిన గుర్తింపు ఉంటుంది. మీ పని తీరు ఆధారం గానే ఈ గుర్తింపు ఉంటుందని మరవద్దు. సూచించారు. ఈ సమావేశానికి హాజరైన డిసిసి అధ్యక్షురాలు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల, పార్లమెంట్ ఇంచార్జ్ ప్రీతం, దయాకర్ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఎన్నికల కమిషన్ కంట్రోల్ లో ఉంటుంది. రాహుల్ ప్రధాని కావడానికే ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని అన్నారు. ప్రధాని మోదీ ఏం చెబితే ఎన్నికల కమిషన్ ఆది చేస్తున్నది అన్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపు కారణంగా బీజేపీ అనుకూల ఫలితాలు వచ్చాయి కాబట్టి అందుకే రాహుల్ గాంధీ అప్రమత్తమై ఈ మీటింగులు పెట్టుకోమన్నారు అని అన్నారు. మన దేశంలో 543 ఎంపీ లలో 300 మంది కాంగ్రెస్ గెలిస్తేనే రాహుల్ ప్రధాని అవుతారు అని అన్నారు.ఇప్పుడు ప్రజల పక్షాన రాహుల్ గాంధీ పార్లమెంట్ లో కొట్లాడుతున్నారు. కానీ రాహుల్ ప్రధాని అవుతేనే ఈ ఓట్ల పంచాయతీ నడుస్తుందని అన్నారు. మెదక్ పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీ గెలవాలని అన్నారు. గెలిస్తేనే దుర్మార్గమైన పాలన ఆగిపోతుందని అన్నారు. దేశంలో మంచి పాలన రాహుల్ గాంధీతో వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.అందుకే పార్టీ డైరెక్షన్ లో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నామని కార్యకర్తలు సూచించారు.

# మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సమావేశం

## మౌలిక వసతుల కల్పన,అభివృద్ధికి అజెండాలపై చర్చ

సికింద్రాబాద్: జూన్ 24: ప్రజాకలం ప్రతినిధి

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన తార్నాకలోని ఎంఎంసి ప్రధాన కార్యాలయంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉన్నత స్థాయి సమావేశంలో మల్కాజ్‌గిరి నగర సమగ్ర అభివృద్ధి,పౌర సేవలకు సంబంధించిన 13 కీలక అజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.




సమావేశం అనంతరం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధికారులతో కలిసి పలు కీలక ప్రాజెక్టుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. నగరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వేస్ట్ టు వండర్ ప్రాజెక్టు కోసం భూమిని గుర్తించడం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పురోగతి,లేక్ ఎకానమీ కార్యక్రమాల పై ఆయన దిశానిర్దేశం చేశారు. ఇక నిర్మాణ,కూల్చివేత వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ, క్యూర్-1 అమలు, కార్పొరేషన్ రెవెన్యూ వసూళ్లు, ప్రత్యేక డ్రైవ్‌ల అనంతరం పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాల ప్రస్తుత స్థితిగతుల ను అడిగి తెలుసుకున్నారు. సోషల్ మీడియా ద్వారా పౌరులతో నిరంతరం అనుసంధానాన్ని కొనసాగించాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని 141 నీట మునిగే (వాటర్‌లాగింగ్) ప్రాంతాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జయేష్ రంజన్ ఆదేశించారు. ఈ సమస్యాత్మక ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అంశంపై కార్యాచరణ ప్రణాళికను వేగవంతం చేయాలని కోరారు. ప్రణాళికా బద్ధమైన కార్యాచరణ,సమర్థవంతమైన పర్యవేక్షణ, వివిధ శాఖల మధ్య సమన్వయంతో మల్కాజిగిరిని పరిశుభ్రమైన, సురక్షితమైన,సుస్థిరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కీలక సమావేశంలో జోనల్ కమిషనర్లు రాధికా గుప్తా, సంచిత్ గంగ్వార్, వికాస్ మహతో, అదనపు కమిషనర్లు రఘుప్రసాద్, వేణు గోపాల్, చీఫ్ ఇంజినీర్ అశోక్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పీడీ యూసీడి సురేష్ కుమార్, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు ఆగకూడదు

-వర్షాకాలం నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాల వైద్యంపై సమీక్ష.

-34 కొత్త డయాలసిస్ సెంటర్లు.. 37 అదనపు మిషన్లకు మంత్రి ఆమోదం .

-మాతా, శిశు మరణాలు జరిగితే సహించేది లేదు..-మంత్రి దామోదర్ రాజనర్సింహ.



సంగారెడ్డి ప్రతినిధి జూన్ 24 (ప్రజా కలం):

రాష్ట్రంలోని అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.. అడవులు, కొండలు, దూర ప్రాంతాలు, రవాణా సమస్యలు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అడ్డంకులు కాకూడదు అన్నారు. వర్షాకాలం మొదలైన నేపథ్యంలో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, హాస్పిటళ్లలో సౌకర్యాలు, ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎదురవుతున్న సవాళ్లు, తదితర అంశాలపై మంత్రి సమీక్ష చేశారు. ఐటీడీఏ ప్రోగ్రామ్ ఆఫీసర్లతో గతంలో చేసిన రివ్యూలో తీసుకున్న నిర్ణయాల అమలుపై మంత్రి ప్రత్యేకంగా ఆరా తీశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవింద్ర నాయక్, ఐటీడీఏ (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ) ప్రోగ్రామ్ ఆఫీసర్లు రాహుల్, మకరంద్, లెనిన్, ట్రైబల్ వెల్ఫేర్, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని హాస్పిటళ్ల అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, తమకు ఎదురు అవుతున్న వివిధ రకాల చాలెంజెస్‌ను అధికారులు మంత్రికి వివరించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు, మాతా, శిశు సంరక్షణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు, డయాలసిస్, క్యాన్సర్ స్క్రీనింగ్, సికిల్ సెల్ నియంత్రణ తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. వర్షాకాలంలో గిరిజన ప్రాంతాల్లో మలేరియా, డెంగీ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మందులు, డయాగ్నస్టిక్ కిట్లు, ఐవీ ఫ్లూయిడ్స్, అవసరమైన వైద్య పరికరాలు ప్రతి హాస్పిటల్‌లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు గ్రామ స్థాయిలోనే వైద్య సేవలు అందించాలని సూచించారు. 108, 102 అంబులెన్స్ సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇటీవల గుండాల పీహెచ్‌సీలో జరిగిన మెటర్నల్ డెత్ ఘటన నుంచి ప్రతి అధికారి పాఠాలు నేర్చుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణలో ఉంచాలని, డెలివరీ డేట్ కంటే ముందుగానే, బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించాలని ఆదేశించారు. మాతా, శిశు సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు.మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న గిరిజన ప్రాంతాల ప్రజలకు చికిత్స మరింత చేరువ చేయడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలను మంత్రి సమీక్షించారు. ప్రస్తుతం ఏజెన్సీ జిల్లాల్లో 25 డయాలసిస్ సెంటర్ల ద్వారా 1,373 మంది యాక్టివ్ రోగులు చికిత్స పొందుతున్నట్లు అధికారులు వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్తగా 170 మిషన్లతో మరో 34 డయాలసిస్ సెంటర్లను మంజూరు చేశామని మంత్రి గుర్తు చేశారు. అలాగే, ఎమర్జెన్సీ డయాలసిస్ సేవల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లోని 12 హాస్పిటళ్లలో అదనంగా 37 డయాలసిస్ మిషన్లను మంజూరు చేస్తున్నామన్నారు. కొత్త డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు త్వరగా పూర్తయ్యేలా ఆరోగ్యశాఖతో పాటు, ఐటీడీఏ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చొరవ తీసుకోవాలని మంత్రి సూచించారు.

ఏజెన్సీ ప్రాంతాల్లోని గురుకులాలను సమీపంలోని హాస్పిటళ్లకు ట్యాగ్ చేయాలని గతంలో మంత్రి సూచించగా, ఈ సమీక్షలో అధికారులు మంత్రికి మ్యాపింగ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గిరిజన, ఎస్సీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సమీప ప్రభుత్వ హాస్పిటళ్లతో అనుసంధానం చేసిన ప్రత్యేక మ్యాపింగ్‌ను మంత్రి సమీక్షించారు. దీనివల్ల అవసరమైన సందర్భంలో విద్యార్థులకు వేగంగా వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. హాస్పిటల్ నుంచి 20 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న విద్యాసంస్థలకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, అత్యవసర రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్, తలసీమియా, రక్తహీనత, క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. మొబైల్ యూనిట్ల ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను విస్తరించడంతో పాటు క్యాన్సర్ నోటిఫికేషన్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా హాస్పిటళ్లు, ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లలో వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, రక్త నిల్వలు, ఇతర అంశాలపై మంత్రి ఐటీడీఏ వారీగా సమీక్ష నిర్వహించారు. ఖాళీల భర్తీ, మౌలిక వసతుల కల్పన, అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులోకి తీసుకురావడంపై వేగంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజెంటేషన్లు, నివేదికలు మాత్రమే సరిపోవని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాలు, తండాలు, ఆశ్రమ పాఠశాలలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలను నిరంతరం సందర్శిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# హైదరాబాద్ మెట్రో కొనుగోలు

## వెనక సీఎం రేవంత్ స్వార్థం ఎమ్మెల్సీ పై దాసోజు శ్రవణ్

## సీఎం రేవంత్, కిషన్ రెడ్డిలకు 25 ప్రశ్నలు

హైదరాబాద్, జూన్ 24 ప్రజాకలం ప్రతినిధి

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరుపై ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మెట్రో రైల్ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పై సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలకు 25 ప్రశ్నలను సంధించారు. మెట్రో రైల్ నిర్మాణంలో కానీ, దానికి నిధులు సమకూర్చడంలో కానీ రూపాయి ఖర్చు చేయని రేవంత్ రెడ్డి, ఇప్పుడు దాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మారుస్తూ మూర్ఖత్వంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఐఆర్ఎఫ్‌సి ఒప్పందం రద్దయిందని, జపాన్ సంస్థ మాయమైందని ఆరోపించిన ఆయన.. అసలు ఐఆర్ఎఫ్‌సి ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి ఏ ప్రాతిపదికన సంతకం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో కిషన్ రెడ్డి, కేటీఆర్ కలిసి మెట్రో అనుమతులను అడ్డుకుంటున్నారని విమర్శించిన రేవంత్ రెడ్డి, ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ అదే కిషన్ రెడ్డిని వెంటబెట్టుకుని కేంద్ర మంత్రిని కలవడం వెనుక ఉన్న మర్మమేంటని ప్రశ్నించారు. ఇది రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిల వ్యక్తిగత వ్యవహారం కాదని, మెట్రో రైల్ ఆస్తులు ఎవరి తాత జాగీరు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రూ. 1,300 కోట్ల మెట్రో రైల్ లోన్‌ను రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసిందని, దాని రోజువారీ వడ్డీనే రూ. రెండున్నర కోట్లు అవుతోందని దాసోజు శ్రవణ్ వెల్లడించారు. ఇప్పటికే ఐఆర్ఎఫ్‌సికి రేవంత్ రెడ్డి రూ. 84 కోట్లు చెల్లించారని, అసలు ఆ జపాన్ సంస్థ ఎవరనేది బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. మెట్రో రైల్ విషయంలో జరుగుతున్న పరిణామాలపై తక్షణమే ఒక పబ్లిక్ డాక్యుమెంట్ (శ్వేతపత్రం) విడుదల చేయాలని, ఐఆర్ఎఫ్‌సి ఒప్పందం రద్దయిందా లేదా అనేదానిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. తలా తోక లేని నిర్ణయాలతో మెట్రో భవిష్యత్తును నాశనం చేస్తున్నారని, ఇలాంటి బాధ్యతారహితమైన



నిర్ణయాలు వేరే దేశాల్లో తీసుకుంటే పదవి నుంచే తొలగిస్తారని పేర్కొన్నారు. మెట్రో రైల్ అంశంపై రేవంత్ రెడ్డి ఆడుతున్న నాటకాలను ప్రజల ముందు ఉంచుతామని, దీనిపై న్యాయపోరాటానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులపై ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమని దాసోజు కొట్టిపారేశారు. రాహుల్ గాంధీ సీటుకే రేవంత్ రెడ్డి ఎసరు పెట్టే ప్రమాదం ఉందని, ఆ విషయాన్ని యెన్నం శ్రీనివాస్ రెడ్డి చూసుకుంటే మంచిదని హితవు పలికారు. రేవంత్ రెడ్డి ఏఐసీసీ లైన్‌కు పూర్తిగా వ్యతిరేకంగా వెళ్తున్నారని విమర్శించారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు ట్రంప్, మోడీల బంధాన్ని తీవ్రంగా విమర్శిస్తుంటే, ఇక్కడ హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డి మాత్రం ఒక రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టేలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో ఒక వైఖరి, హైదరాబాద్‌లో ఒక వైఖరి ఎందుకు ఉంటుందో సమాధానం చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి ఎప్పటికైనా బీజేపీలో చేరడం ఖాయమని జోస్యం చెప్పిన దాసోజు శ్రవణ్.. ఆయన భవిష్యత్తులో అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మలా మారబోతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# మాదకద్రవ్యాల పట్ల యువత దూరంగా ఉండాలి

**మాదకద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఆర్ జి ఐ ఏ ఎసీపీ శ్రీకాంత్ గౌడ్, పహాడీషరీఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి పహాడీ షరీఫ్ పోలీసులు డ్రగ్ అవేర్నెస్ క్యాంపెయిన్**




మహేశ్వరం, జూన్ 24, (ప్రజా కలం)

మాదకద్రవ్యాల పట్ల యువత దూరంగా ఉండాలని ఆర్ జి ఐ ఏ ఎసీపీ శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఆర్ జి ఐ ఏ ఎసీపీ శ్రీకాంత్ గౌడ్, పహాడీషరీఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కొనసాగుతున్న మాదకద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమాలను పాటించడంలో భాగంగా, పహాడీషరీఫ్ పోలీసులు పహాడీషరీఫ్ పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్ అవేర్నెస్ను నిర్వహించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వ్యక్తులు, కుటుంబాలు సమాజంపై దాని దుష్ప్రభావం గురించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించి, డ్రగ్స్ సంబంధిత కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మాదక ద్రవ్యాల వ్యాపారం మాదకద్రవ్యాల దుర్వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని సత్వర చర్య కోసం పోలీసులతో పంచుకోవాలని పౌరులను ప్రోత్సహించారు.

# సింగాటం గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవం

గజ్వేల్:24 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వంటేరు యాదవ్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముదిరాజ్ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెండే మధు స్వాగతం



పలికారు.అనంతరం నాయకులు పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి కటాక్షంతో రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని,సకాలంలో వర్షాలు కురిసి ప్రజల జీవితాల్లో సుఖశాంతులు,సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధి, గ్రామీణ ప్రగతి, ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెండే మధు,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,మాజీ ఎంపీపీ అమరావతి తదితర నాయకులను కూడా బిఆర్ఎస్ నాయకులు,ముదిరాజ్ సంఘం ప్రతినిధులు శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఎంపీపీ అమరావతి, ఉపసర్పంచ్ నర్సింలు, టీ.ఈ. సంజీవరెడ్డి,టీ.రాంచంద్రారెడ్డి,వై. శ్రీనివాస్ రెడ్డి, టీ.కిష్టారెడ్డి, జి.దయాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,జి.స్వామి,సాగర్ గౌడ్, ఎం. నరేష్, కరుణాకర్, నరేష్ గౌడ్, ప్రహ్లాద్ గౌడ్, మల్లేశం పాల్గొన్నారు. అలాగే ముదిరాజ్ సంఘం కుల పెద్దలు అందోల్ మల్లేశం, కుంట పోచయ్య, కుంట రాజు,అందోల్ శ్రీనివాస్, అందోల్ స్వామి, ఇప్ప రాజు, అందోల్ మహేష్, కుంట నరేష్ తదితరులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏటీఎంకు వచ్చిన డబ్బులు మాయం

హైదరాబాద్ : హైదరాబాద్లోని ఐఎస్ సదన్ ప్రాంతంలో పట్టపగలే భారీ చోరీ చోటుచేసుకుంది. ఏటీఎంలో నింపేందుకు తీసుకువచ్చిన సుమారు రూ.17 లక్షల నగదును దుండగులు అపహరించారు. ఈ ఘటన జరిగిన వెంటనే క్యాష్ వ్యాన్ డ్రైవర్ కూడా కనిపించకుండా పోవడంతో, ఇది తెలిసిన వారి పనేనని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.ఓ క్యాష్ మేనేజ్మెంట్ ఏజెన్సీకి చెందిన సిబ్బంది ఏటీఎంలో నగదు నింపేందుకు వ్యాన్లో అక్కడికి చేరుకున్నారు. సిబ్బంది ఏటీఎం కియోస్క్లోకి వెళ్లిన సమయంలో, ఇద్దరు దుండగులు బైక్పై వచ్చి వ్యాన్లో ఉన్న నగదు పెట్టెను ఎత్తుకెళ్లారు. ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికే డ్రైవర్ కూడా పరారీ కావడంతో, అతడు దొంగలతో కుమ్మక్కై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రధానంగా డ్రైవర్ పాత్రపైనే దృష్టి సారించి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో పట్టపగలే ఈ తరహా చోరీ జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# ఒక దేశం--ఒక పౌరుడు- ఒకే ఓటు విధానాన్ని అమలుకు బీఆర్ఎస్ డిమాండ్

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లిఖిత పూర్వక వినతిపత్రం



హైదరాబాద్, జూన్ 24 ప్రజాకలం ప్రతినిధి

ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన ఎన్నికల ప్రక్రియను బోగస్, నకిలీ ఓట్ల బెడద నుంచి పూర్తిగా విముక్తి చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. నకిలీ ఓట్లను తొలగించకుండా చేపట్టే ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ తన అసలు లక్ష్యాన్ని చేరుకోలేదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు.. ఒక దేశం -- ఒక పౌరుడు -- ఒకే ఓటు అనే సిద్ధాంతాన్ని అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఆయన ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం తెలంగాణ భవన్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల పవిత్రతకు విఘాతం కలిగించే బోగస్ ఓట్ల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. డూప్లికేట్ ఓటర్లు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తూ ప్రజల అసలు తీర్పును వక్రీకరిస్తున్నారని, ఒక రాష్ట్రంలో ఓటు హక్కు ఉంచుకుని మరో రాష్ట్రంలో కూడా ఓటరుగా నమోదైన వారిని గుర్తించి తొలగించే స్పష్టమైన విధానం ఇప్పటికీ లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. హైదరాబాద్ నేడు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల ప్రజలు నివసిస్తున్న అంతర్జాతీయ నగరంగా ఎదిగిందని, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎందరో ఇక్కడ స్థిరపడ్డారని దాసోజు శ్రవణ్ గుర్తుచేశారు. వీరిలో చాలామంది తమ స్వరాష్ట్రాల్లో ఓటు హక్కును రద్దు చేసుకోకుండానే ఇక్కడ కూడా ఓటరుగా నమోదు అవుతున్నారని, ఒకే వ్యక్తికి రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తొలిసారిగా జరుగుతున్న ఈ సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అత్యంత కీలకమైనదని, అందువల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఉమ్మడిగా పనిచేస్తూ రెండు రాష్ట్రాల ఓటరు జాబితాలను పరస్పరం పరిశీలించాలని సూచించారు. రెండు రాష్ట్రాల ఎన్నికల యంత్రాంగాలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకొని, నకిలీ నమోదులను ఏరివేస్తేనే ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ ప్రక్రియను కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేయకుండా బీహార్, రాజస్థాన్, గుజరాత్, కేరళ, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారి విషయంలో కూడా వర్తింపజేస్తూ.. రాష్ట్రాల మధ్య ఉన్న డూప్లికేట్ ఓట్లను గుర్తించే జాతీయ స్థాయి డిజిటల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

?ప్రజాప్రాతినిధ్య చట్టం--1951 ప్రకారం ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓటు నమోదులు ఉండటం, తప్పుడు సమాచారంతో ఓటరుగా నమోదు కావడం, బోగస్ ఓటు వేయడం చట్టరీత్యా నేరమని, దీనికి ఏడాది వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని శ్రవణ్ హెచ్చరించారు. ఈ కఠినమైన చట్టాలపై ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అమాయకులను తప్పుదోవ పట్టిస్తున్నారని, అందువల్ల ఎన్నికల సంఘమే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కేవలం రాష్ట్రాల మధ్యే కాకుండా, ఒకే రాష్ట్రంలోని వేర్వేరు నియోజకవర్గాల్లో లేదా ఒకే నియోజకవర్గంలో వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న నకిలీ ఓట్లను సైతం సమగ్రంగా గుర్తించి తొలగించాలన్నారు. ఓటు పవిత్రతను కాపాడటానికి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేసిన ఆయన, అవసరమైతే ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఢిల్లీలో కలిసి తమ వాదనను బలంగా వినిపిస్తామని వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు కురువ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేజంక్షన్ గా కుప్పం




తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కొత్త రైల్వే జంక్షన్ అందుబాటులోకి రానుంది. రెండేళ్లలో కుప్పం రైల్వే జంక్షన్గా మారనుంది. కర్ణాటకలోని మారికుప్పం నుంచి చిత్తూరు జిల్లా కుప్పం వరకూ కొత్త రైల్వేట్రాక్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పనులలో రైల్వే అధికారులు వేగం పెంచారు. ప్రస్తుతం ఈ మార్గంలోని భూములను చదును చేసే పనులు జరుగుతున్నాయి. కర్ణాటక సరిహద్దుల నుంచి ఏపీ సరిహద్దు వరకు భూమిని చదును చేసే పనులను చేపడుతున్నారు. ఇందులో ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి . అలాగే బిసానత్తం నుంచి కుప్పం వరకు 18 కిలోమీటర్ల మేరకు పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం 269 ఎకరాల భూమిని సేకరించారు. ఈ నూతన రైలు మార్గం ఏర్పాటు కోసం రూ.363 కోట్లు అంచనాలతో పనులు జరుగుతున్నాయి. 2028 మార్చికల్లా పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.మరోవైపు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులలో ఉంటుంది కుప్పం. రెండు రాష్ట్రాలకు సుమారుగా 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. చెన్నై బెంగళూరు రైల్వే మార్గంలో కుప్పం రైల్వేస్టేషన్ ఉండటంతో.. రోజూ పదుల సంఖ్యలో రైళ్లు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రైల్వేశాఖ కుప్పం రైల్వేస్టేషన్ను అభివృద్ధి చేస్తోంది. ఈ క్రమంలోనే 2011లో కుప్పం - మారికుప్పం మధ్యన కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేశారు. 23.7 కి.మీ. మేరకు కుప్పం రామకుప్పం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేసేందుకు రైల్వేశాఖ అధికారులు ప్రణాళికలు రచించారు. కుప్పం, మల్లేపల్లె, నక్కనపల్లి, గుండ్లసాగరం, కనమనపల్లె, అగరం, కుప్పిగానిపల్లి, కోటచెంబగిరి, పొగురుపల్లె, బిసానత్తం, అత్తిసత్తం మీదుగా మారికుప్పం వరకూ ఈ ట్రాక్ నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే భూసేకరణ పూర్తి చేసింది. అలాగే మారికుప్పం ప్రాంతం నుంచి కర్ణాటక సరిహద్దు వరకు పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యి కుప్పం-మారికుప్పం రైల్వేట్రాక్ అందుబాటులోకి వస్తే.. ఈ మార్గంలో ప్యాసింజర్ రైళ్ల రాకపోకలు పెరుగుతాయి. అలాగే కుప్పం రైల్వేస్టేషన్ జంక్షన్గా రూపుదిద్దుకుంటుందని అధికారులు చెప్తున్నారు

# ఉత్తరాంధ్ర అభివృద్ధి పరుగులు

విశాఖపట్టణం : ఉత్తరాంధ్ర పై వెనుకబాటు ఒక అపవాదు ఉంది. విశాఖ జిల్లాను పక్కన పెడితే విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లా వెనుకబడి ఉన్నాయన్నది ఇప్పటివరకు ఉన్న ప్రచారం. అయితే దానికి చెక్ పడనుంది. ఉత్తరాంధ్ర అన్ని విధాల అభివృద్ధికి పునాది పడింది. వచ్చే నెలలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం జాతికి అంకితం చేయనున్నారు. మరోవైపు విశాఖ తో పాటు ఉత్తరాంధ్రకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఇప్పటికే గూగుల్ డేటా సెంటర్ రాకతో.. ఐటీ అనుబంధ పరిశ్రమల చూపు విశాఖ వైపు ఉంది. కేవలం విశాఖ మాత్రమే కాదు విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లాలో కూడా ఈ పరిశ్రమల విస్తరణకు అవకాశం ఉంది.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అనేది ఉత్తరాంధ్రకు గేమ్ చేంజర్గా నిలవనుంది. అన్ని రంగాల అభివృద్ధికి ఇది దోహదం కానుంది. పైగా సువిశాల తీర ప్రాంతం ఉత్తరాంధ్ర సొంతం. పర్యాటకంగానూ చాలా కీలక ప్రాజెక్టులు నిర్మితం కానున్నాయి ఉత్తరాంధ్రలో. కేవలం ఉత్తరాంధ్ర మాత్రమే కాదు పక్కనే ఉన్న ఒడిస్సా, చత్తీస్గడ్ ప్రజలు సైతం భోగాపురం ఎయిర్పోర్ట్ మీదుగా రాకపోకలు సాగించనున్నారు.

కచ్చితంగా ఇది విశాఖ తో పాటు ఉత్తరాంధ్రకు కలిసి వచ్చే అంశం. ఇతర రంగాల్లో కూడా అభివృద్ధి సాధిస్తే ఆదాయం భారీ స్థాయిలో సమకూరే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖ- రాయపూర్ గ్రీన్ హైవే ఈ ఏడాది అందుబాటులోకి రానుంది. ఒడిస్సా తో పాటు చత్తీస్గడ్ వరకు 500 కిలోమీటర్ల మేర ఈ రహదారి దాదాపు నిర్మితమైంది. దీంతో ఉత్తరాది రాష్ట్రాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. ప్రధానంగా ఉత్తరాంధ్రలో తయారీ రంగ పరిశ్రమలతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు మరింత అభివృద్ధి కానున్నాయి. శ్రీకాకుళంలో కొబ్బరి జీడి ఉత్పత్తులకు జాతీయస్థాయి మార్కెట్ కలగనుంది. వీటితో పాటు అటవీ ప్రాంతాల్లో లభించే అటవీ ఉత్పత్తులకు సైతం మార్కెట్ సదుపాయం రానుంది. రవాణా మరింత మెరుగు పడనుంది. రవాణా అందుబాటులోకి రావడంతో ఔత్సాహికులు పరిశ్రమలు పెట్టేందుకు ఆసక్తి చూపుతారు. భారీగా పెట్టుబడులు కూడా పెడతారు.మరో రెండేళ్లలో గూగుల్ డేటా సెంటర్ నిర్మితం కానుంది. మరోవైపు రిలయన్స్ డేటా సెంటర్ సైతం ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ ఐటి అనుబంధ పరిశ్రమలు కేవలం విశాఖకు మాత్రమే పరిమితం కావడం లేదు.

విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లాలో కూడా ఇవి ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మరోవైపు శ్రీకాకుళం జిల్లాలో కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణం ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి.

కోస్టల్ క్యారీడార్ తో పాటు మూడో రైల్వే లైన్ నిర్మాణం కానుంది.

ఇలా రవాణా పరంగా కనెక్టివిటీ పెంచుకుంటోంది ఉత్తరాంధ్ర. తద్వారా మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేయనుంది అన్నమాట.

# గ్రేటర్ ఎన్నికల యంత్రాంగానికి జీహెచ్ఎంసీ కమిషనర్ దిశానిర్దేశం

## ఈఎఫ్ ఫారాల పంపిణీ, సేకరణ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలు

హైదరాబాద్, జూన్ 24 ప్రజాకలం ప్రతినిధి

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా, నిక్కచ్చిగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో నగరంలోని 15 మంది నియోజకవర్గ




ఎన్నికల అధికారులు (ఈఆర్ఓలు), 93 మంది సహాయ ఎన్నికల అధికారులు (ఏఈఆర్ఓలు), 15 మంది జిల్లా శిక్షకులు (డీటీలు), 406 మంది బీఎల్ఓ సూపర్వైజర్లతో ఆయన విస్తృత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఎన్నికల యంత్రాంగానికి ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు.

అర్హులైన ఓటర్లందరికీ ఎన్యుమరేషన్ ఫారాలను (ఈఎఫ్) సకాలంలో పంపిణీ చేసి,వాటిని తిరిగి పక్కాగా సేకరించాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఫారాల పంపిణీ, సేకరణ, ఓటర్లు అందించిన వివరాల క్షేత్రస్థాయి పరిశీలన ఆ సమాచారాన్ని బీఎల్ఓ యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు.ఈ ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ, ప్రతి ఓటరునూ చేరడమే లక్ష్యంగా బూత్ స్థాయి ఏజెంట్లతో (బీఎల్ఏ) సమన్వయం చేసుకోవాలని సూచించారు.

బీఎల్ఓలు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అనుసరించాల్సిన విధులను, నిబంధనలను కమిషనర్ వివరించారు. విధి నిర్వహణలో ఎలాంటి పక్షపాతం లేకుండా,సమాచార నమోదులో ఖచ్చితత్వాన్ని పాటించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రామాణిక నిబంధనల ప్రకారం, నిర్దేశిత గడువులోగా తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయాలని ఎన్నికల సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు.

